

పాస్ పోర్టు కోసం కోర్టును ఆశ్రయించిన మిథున్ రెడ్డి

AKANDA BHOOMI

RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక



సమాజంలో జ్ఞాన జ్యోతిని వెలిగిస్తున్నది బ్రాహ్మణులే: ఢిల్లీ సీఎం రేఖా గుప్తా

సంపుటి : 03 సంచిక : 235 ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజీలు : 08, మంగళవారం 07-10-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## గాజాకు చివరి హెచ్చరికలు జారీ చేసిన ట్రంప్

ఆలస్యమైతే భారీ రక్తపాతం తప్పదని తీవ్ర వ్యాఖ్యలు

ఈజిప్టులో ఇజ్రాయెల్, హమాస్ మధ్య కీలక చర్చలు



ఇజ్రాయెల్, గాజాల మధ్య శాంతి నెలకొల్పేందుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కీ రోల్ ప్లే చేస్తున్న విషయం తెలిసిందే.ఇందులో భాగంగా హమాస్‌కు 20 సూచనలతో మిగతా 2లో

## మంచులో చిక్కుకున్నవెయ్యి మంది

ఎవరెస్ట్ పై మంచు తుపాను బీభత్సం సృష్టించింది. సుమారు వెయ్యి మంది పర్వతారోహకులు చిక్కుకుపోయారు.



ఎవరెస్ట్ పై మంచు తుపాను బీభత్సం సృష్టించింది. సుమారు వెయ్యి మంది పర్వతారోహకులు చిక్కుకుపోయారు.వీరిని రక్షించేందుకు స్థానికులతో కలిసి అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. టిబెట్ ఎవరెస్ట్ పర్వతం తూర్పువాలు వైపు సాయంత్రం నుంచి మిగతా 2లో

## పలాసలో ఎయిర్ పోర్టు నిర్మాణం వల్ల ఏ ఒక్కరైతుకు అన్యాయం జరగదు

**పలాసలో ఎయిర్ పోర్టు నిర్మాణానికి అడుగులు**

- రైతులతో అవగాహన సదస్సులో పాల్గొన్న కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు
- అభ్యంతరాలు, సూచనలు వ్యక్తం చేసిన రైతులు
- స్వయంగా నమోదు చేసుకున్న కేంద్ర మంత్రి



ప్రతి గ్రామంలో సభలు నిర్వహించి, ప్రజలందరి ఆమోదంతోనే విమానాశ్రయ నిర్మాణ పనులు ప్రారంభిస్తామని, ఈ విషయంలో ఏ ఒక్క రైతుకూ మిగతా 2లో

## మీ అలసత్వం కారణంగానే పేద విద్యార్థులు ప్రాణాలు కోల్పోతున్నారు

**అమౌంట్ చెల్లించకపోతే సీటు కోల్పోయే అవకాశం ఉంది**

- ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఈ ఘోరం జరిగింది
- కురుపాం గురుకులంలో ఇద్దరు విద్యార్థినల మృతి చెందారంటూ జగన్ ఫైర్
- పాడైన ఆర్వో ప్లాంటును పట్టించుకోకపోవడమే కారణమని ఆరోపణ
- మృతుల కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున పరిహారం అందించాలని డిమాండ్



పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో ఇద్దరు విద్యార్థినులు మిగతా 2లో

## కాంగ్రెస్‌ను ఓడించేందుకు యూరియా సమస్యలు చాలు



- రైతుల కష్టకాలంలో ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని యూరియా ఒక్కటే కాంగ్రెస్‌ను ఓడిస్తుందని మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు.
- మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో బీఆర్ఎస్ మండల విస్తృత స్థాయి సమావేశం మండల అధ్యక్షుడు మైదం దేవేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు.
- ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని సూచించారు.

రైతుల కష్టకాలంలో ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మిగతా 2లో

ఏపీ

## బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ నాటకాలు

స్థానిక సంస్థలకు కాంగ్రెస్, బీఆర్ఎస్ చేసిన అన్యాయాలపై విస్తృత ప్రచారం చేయాలి
బీజేపీ పదాధికారుల భేటీలో నిర్ణయం.. ఎంపీలు, ఎమ్మెల్యేలకు జిల్లాల బాధ్యతలు
మనది టీం బీజేపీ: అధ్యక్షుడు రాంచందర్‌రావు.. కలిసికట్టుగా పనిచేద్దాం: కిషన్‌రెడ్డి
ఎంపీలు, ఎమ్మెల్యేల మధ్య సమన్వయ లోపం: ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి
రెండు జిల్లాల అధ్యక్షుల పని తీరుపై ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అసహనం



రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు స్థానిక సంస్థలకు చేసిన అన్యాయాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని బీజేపీ నిర్ణయించింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వం నాటకాలాడుతోందని మండిపడింది. బీఆర్ఎస్ హయాంలో పంచాయతీలను నిర్వీర్యం చేసిన అంశాలతో పాటు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని క్షేత్రస్థాయిలో ఎండగట్టాలని తీర్మానించింది. మరోవైపు స్థానిక ఎన్నికల్లో మెజారిటీ స్థానాలను కైవసం చేసుకోవడమే మిగతా 2లో

## సుప్రీంకోర్టు తీర్పుతో సంతోషంగా ఉంది

- జీవోను సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్
- ముందు హైకోర్టునే తేల్చుకోవాలని పిటిషనర్‌కు స్పష్టమైన సూచన
- సుప్రీం తీర్పుపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హర్షంతెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో పెద్ద ఊరట లభించింది.
- రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జారీ చేసిన జీవోను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది.
- ఈ అంశంపై ఇప్పటికే తెలంగాణ హైకోర్టులో విచారణ జరుగుతున్నందున, అక్కడే తేల్చుకోవాలని పిటిషనర్‌కు స్పష్టం చేసింది.
- స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన జీవోను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు డిస్మిస్ చేసింది.

**పిటిషన్‌ను డిస్మిస్ చేసినందుకు సంతోషం**

**బీసీ రిజర్వేషన్లను అమలు చేసి తీరుతాం**

**స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వ జీవో**

**విచారణకు నిరాకరించి పిటిషన్‌ను కొట్టివేసిన ధర్మాసనం**



సుప్రీం తీర్పుపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హర్షంతెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో పెద్ద ఊరట లభించింది. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జారీ చేసిన జీవోను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఈ అంశంపై ఇప్పటికే తెలంగాణ హైకోర్టులో మిగతా 2లో

## మీ డబ్బు. రూ. 2 లక్షల కోట్లు ఉంది.. వచ్చి తీసుకోండి



- బ్యాంకు డిపాజిట్లు, బీమా, ప్రావిడెంట్ ఫండ్, షేర్ల రూపంలో బ్యాంకులు, నియంత్రణ సంస్థల వద్ద రూ. 1.84 లక్షల కోట్ల విలువైన ఆర్థిక ఆస్తులు ఎటువంటి క్లెయిమ్ లేకుండా ఉన్నాయని అన్నారు

మీరు, మీ కుటుంబీకులు కష్టించి కూడబెట్టిన డబ్బు. దాదాపు రూ. 2 లక్షల కోట్లు మిగతా 2లో

## కేంద్ర ప్రభుత్వ పూర్వోదయ స్కీంను పూర్తిగా వినియోగించుకోవాలి

**ఈ స్కీంను సద్వినియోగం చేసుకోవాలి**

**వ్యవసాయ అనుబంధ రంగాలపై ముఖ్యమంత్రి సమీక్ష**

**రైతులను ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలతో అనుసంధానించాలి**


- సామూహిక పశువుల షెడ్ల నిర్వహణ బాధ్యత డ్వాక్రా సంఘాలకు అప్పగింతపై పరిశీలన
- రాష్ట్రంలో ఆక్వా కల్చర్ యూనివర్సిటీ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశాలు
- 175 నియోజకవర్గాల్లోని ఎంఎస్ఎంఈ పార్కుల్లో ఫుడ్ ప్రాసెసింగ్ జోన్లు ఏర్పాటు
- రాష్ట్రంలో వ్యవసాయ ముఖచిత్రాన్ని సమూలంగా మార్చే దిశగా, రైతులను నేరుగా పారిశ్రామిక రంగానికి అనుసంధానించే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక ఆదేశాలు జారీ చేశారు.
- కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'పూర్వోదయ స్కీం'ను అందిపుచ్చుకుని సద్వినియోగం చేసుకోవాలని, వ్యవసాయ అనుబంధ రంగాలలో రాష్ట్ర రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడమే లక్ష్యంగా స్పష్టమైన ప్రణాళికతో ముందుకు సాగాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.
- అమరావతిలోని తన క్యాంప్ కార్యాలయంలో ఉద్యాన, ఆక్వా, ఫుడ్ ప్రాసెసింగ్, మైక్రో ఇరిగేషన్ రంగాలపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.

రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించాలన్నా, పంట నష్టం జరగకుండా ఉండాలన్నా ప్రతి రైతునూ ఏదో ఒక పరిశ్రమతో అనుసంధానించడమే సరైన మార్గమని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.



రాష్ట్రంలో వ్యవసాయ ముఖచిత్రాన్ని సమూలంగా మార్చే దిశగా, రైతులను నేరుగా పారిశ్రామిక రంగానికి అనుసంధానించే లక్ష్యంతో మిగతా 2లో

## జగన్ అధికారంలో ఉంటే మన 'ఫీవర్ స్టార్' ఇలా అనేవారు



- పవన్ కల్యాణ్, టీడీపీ ప్రభుత్వాన్ని టార్గెట్ చేసిన యాంకర్ శ్యామల
- కల్తీ మద్యం, యూరియా కొరత అంశాలపై ఘాటు వ్యాఖ్యలు
- జగన్ అధికారంలో ఉంటే పవన్ ఊగిపోయేవారంటూ ఎద్దేవా
- టీడీపీ కల్తీ మద్యం ఫ్యాక్టరీలంటూ వచ్చిన పత్రికా కథనం ప్రస్తావన మిగతా 2లో

## డీ అడిక్షన్ కేంద్రాల బలోపేతానికి రూ.33.80 కోట్లు



- రాష్ట్రంలో డీ అడిక్షన్ (మత్తు ప్రభావ విమోచన) కేంద్రాల బలోపేతానికి రూ.33.80 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. జిల్లా, బోధనా సుపత్రుల్లో గల 21 కేంద్రాల్లో వైద్యపరికరాలు, మందులు, మౌలిక సదుపాయాల కల్పన, సాంకేతిక వ్యవస్థను మెరుగుపరచడం, సిబ్బందికి ప్రోత్సాహకాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

రాష్ట్రంలో డీ అడిక్షన్ (మత్తు ప్రభావ విమోచన) కేంద్రాల బలోపేతానికి రూ.33.80 కోట్లతో ప్రతిపాదనలు మిగతా 2లో

# అన్ని స్థానాలలో సిపిఎం పోటీ....




**బూర్గంపాడు అక్టోబర్ 6. (అఖండభూమి న్యూస్):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భోగంపాడు మండలంలోని 17 ఎంపీటీసీ సభ్యులు, జడ్పిటిసి స్థానానికి సిపిఎం పార్టీ పోటీ చేస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి చెప్పారు. సోమవారం నాడు బూర్గంపాడు మండల కమిటీ సమావేశం సారాపాకలోని సిపిఎం కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ నిరంతరం ప్రజలు, రైతులు, కార్మికులు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కార్మిక హక్కుల కోసం సిపిఎం పార్టీ ఆందోళన లుక్ చేపట్టి, అనేక హక్కులు సాధించిందని గుర్తు చేశారు. ప్రజా సమస్యలే దేయంగా, నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ, పనిచేస్తున్న సిపిఎం పార్టీ అభ్యర్థులను ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ప్రతి గ్రామంలోని ప్రజా సమస్యలను సర్వేలు చేసి, సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పార్టీ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. మండలంలోని పోడు భూముల సమస్యలపై గిరిజనుల పక్షాన నిలబడి, ఫారెస్ట్ అధికారుల ఆగడాలకు వ్యతిరేకంగా సిపిఎం పార్టీ పోరాడి, గిరిజనులకు అండగా నిలిచిందని గుర్తు చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ధన, మద్యం సీసాలతో ఓట్లు కొనుక్కొని, ఎన్నికల అనంతరం ప్రజలకు ముఖం చూపించని అభ్యర్థులను తిరస్కరించాలని కోరారు. సిపిఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజల పక్షాన నిలిచి, పోరాడే సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాండవుల రామనాథం, పాపినేని సరోజన, ఎస్కే ఆబిదా, భయ్యా రాము, గుంటుక కృష్ణ, రాయల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు....

## సుప్రీంకోర్టు తీర్పును స్వాగతించిన టిపిసిసి అధ్యక్షులు

**హైదరాబాద్ అక్టోబర్ 6. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించడంతో గిట్టను వారు దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టును ఆశ్రయించారని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. సోమవారం నాడు సుప్రీంకోర్టులో 42 శాతం రిజర్వేషన్లపై చేసిన ప్రకటన బీసీలకు ఊరట కలిగించిందని చెప్పారు. ఇప్పటికే ప్రభుత్వం మూడు చట్టాలు, ఒక ఆర్డినెన్స్, ఒక జీవో తీసుకువచ్చి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు గట్టిగా కృషి చేస్తుందని స్పష్టం చేశారు. ఏఐసిసి అగ్ర నాయకులు రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏఐసిసి ఇంచార్జి మీనాక్షి నటరాజన్ లు బీసీ రిజర్వేషన్ల అమలు కోసం నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. అక్టోబర్ 8న తెలంగాణ హైకోర్టులో కూడా ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బీసీలకు రాజకీయంగా 42% రిజర్వేషన్ల అమలు కోసం, అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. సుప్రీంకోర్టు తీర్పుతో కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని బిఆర్ఎస్ పార్టీలు కళ్ళు తెరచి బీసీల అభ్యున్నతి కోసం ముందుకు రావాలని పిలుపునిచ్చారు....

## కన్నీళ్లు పెట్టుకుంటున్న జొన్న రైతు అన్నలు



**బాల్కొండ నియోజకవర్గం అక్టోబర్ 06 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండల్ బడా భీంగల్ గ్రామంలో మొక్కజొన్న రైతుల కష్టాలు చూడలేని ఉన్నాయని మొక్కజొన్న రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారు వర్షాలకు తడిసి ముద్దయితున్న మొక్కజొన్న ప్రభుత్వం రైతులకు పట్టించుకోవడం లేదని వాపోతున్నారు కొనుగోలు కేంద్రాలు లేక దళారులకు 1500 నుంచి 1800 అమ్మేస్తున్నామని బాధపడి చెబుతున్నారు ప్రభుత్వం ఇప్పటికైనా మొక్కజొన్న రైతులకు మేలు జరిగేలాగా చూడాలని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని మొక్కజొన్న రైతులు ప్రభుత్వానికి వ్యవసాయ అధికారులకు డిమాండ్ చేస్తున్నారు ప్రతి గ్రామంలో మొక్కజొన్న రైతుల బాధ చెప్పుకోలేని ఈ స్థితిలో ఉందని రైతులు పండించిన పంటకు దిగుబాట ధర లేక నష్టాల్లో మునిగామని కన్నీరు పెట్టుకుంటున్నారు రైతులకు ఒక శాపం గా మారిందని ప్రభుత్వం మొక్కజొన్న రైతులపై ఆలోచన చేసి దళారులతో ప్రభుత్వం మమ్మల్ని కాపాడాలని వేయికళ్లతో కొనుగోలు కేంద్రాలని చూస్తున్నామని చెప్పారు రైతులకు ఇక్కడున్న నాయకులు పట్టించుకోవడంలేదని ఎంతో బాధతో చెప్పడం జరిగింది మేము ప్రభుత్వానికి కోరుకుంటున్నది ఏమనగా మండలానికి కనీసం ఒక కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి రైతుల విజ్ఞప్తి

## ఆర్టిఐ నూతన లోగోను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి



**హైదరాబాద్ అక్టోబర్ 6. (అఖండభూమి న్యూస్):** 20వ జాతీయ ఆర్టిఐ వారోత్సవాల సందర్భంగా రాష్ట్ర సమాచార కమిషన్ బృందం సభ్యులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా రూపొందించిన తెలంగాణ ఆర్టిఐ లోగోను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఐ చీఫ్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, కమీషనర్లు బోరెడ్డి అయోధ్య రెడ్డి, పీవీ శ్రీనివాసరావు, మొహసినా, పర్వీన్, దేశాల భూపాల్, మెర్ల వైష్ణవి, తదితరులు పాల్గొన్నారు....

## భూ మాఫియాను రెవిన్యూ అధికారులు ముక్కు పాదంతో అణిచివేయాలి


భూ బాధిత హక్కులను హరించి వేసే, రెవెన్యూ శాఖను పరిశుద్ధం చేయాలి....

పి ఆర్ పి రాష్ట్ర అధ్యక్షులు వెంకటస్వామి డిమాండ్...



**చిట్యాల అక్టోబర్ 6. (అఖండభూమి న్యూస్):** ప్రజల పట్టా భూములను, అసైన్డ్ భూములను భూమాఫియా దౌర్జన్యంగా, అక్రమంగా ఆక్రమిస్తే, అక్రమార్కులపై ఉక్కు పాదం మోపి, అలచి వేయాల్సిన రెవిన్యూ శాఖ అధికారులే భూ భాదిత హక్కులను అణచివేయడం సమంజసం కాదని ప్రజా పోరాట సమితి (పిఆర్పిఎస్) రాష్ట్ర అధ్యక్షులు నూనె వెంకటస్వామి అన్నారు. సోమవారం నాడు చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని శివనేనిగూడెంలో భూమాఫియా ఆగడాలను ఆయన నాయకతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మేలు చేయని రెవెన్యూ శాఖను పరిశుద్ధం చేసి, సంస్కరించే వైపు ప్రజలు పోరాడాలని పిలుపునిచ్చారు. భూములపై తమ హక్కులను కాపాడుకోవడానికి భూమాఫియాను ఎదిరించి, నిలబడాలని కోరారు. భూమాఫియా అరించి వేస్తున్న హక్కుల విషయంలో స్థానిక రెవిన్యూ శాఖ పూర్తిస్థాయిలో పనిచేసి, ప్రజల హక్కులను కాపాడే వైపు కృషి చేయాలని సూచించారు. ప్రజల హక్కులను రక్షించకుండా, భూమాఫియాకు రెవిన్యూ శాఖ సహకరించడం సమంజసం కాదని అన్నారు. వెంటనే బాధిత రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే పిఆర్పిఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగిళ్ల యాదయ్య, బైరు వెంకన్న గౌడ్, బర్రె సంజీవ, బాధిత రైతులు, తదితరులు పాల్గొన్నారు....

## బడా భీంగల్ దుర్గాదేవి శోభాయాత్రలో పాల్గొన్న అనిల్ ఈరవత్రి



**బాల్కొండ నియోజకవర్గం అక్టోబర్ 06 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండల్ చైతన్య యూత్ సభ్యులు అధ్యక్షుడు అనిల్ ఇరవత్రికి శాలువాతో సన్మానం చేయడం జరిగింది బడా భీంగల్ గ్రామ కాంగ్రెస్ నాయకులు అనిల్ ఈరవత్రికి ఘన స్వాగతం పలికారు బడా భీంగల్ గ్రామం లో యువ చైతన్య యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన దుర్గాదేవి శోభాయాత్ర లో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన మాజీ ప్రభుత్వ విప్ ప్రస్తుత టీజీఎండిసి చైర్మన్ అనిల్ ఈరవత్రి మాట్లాడుతూ దుర్గాదేవి శోభాయాత్రలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు పూజలు పాల్గొని దుర్గ మాత అందరికీ చల్లగా చూడాలని ప్రజల కష్టాలు తీరాలని విశ్వ రోగాలకు ప్రజలకు దూరం ఉంచాలని రైతన్నలకు కష్టాలు రాకుండా చూడాలని ముక్కడం జరిగిందని తెలిపారు యువ చైతన్య యూత్ క్లబ్ అధ్యక్షుడు మాట్లాడుతూ మా పిలుపుమేరకు అనిల్ ఈరవత్రి మా గ్రామం కి రావడం ఎంతో సంతోష గా ఉందని మా చైతన్య యూత్ తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నాం ఈ కార్యక్రమంలో భీంగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోధేరే స్వామి అలాగే మండల నాయకులు కుంట రమేష్, కన్నె సురేందర్, జే. జె నరసయ్య, నాగేంద్ర, గట్టు సతీష్, రావుల మోహన్, పిట్ల శ్రీనివాస్, రావుల లింబాద్రి, లక్కం,మల్లేష్ బడా భీమ్గల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వడ్ల సురేష్, దాకటి స్వామి, విజయ్, ముల్క అరుణ్, కస్ప గంగారం, ఆకుల నడ్పిగంగాధర్,మహేష్ గ్రామ పెద్దలు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలతో నష్టపోతే, ఇటువైపు చూడని హరీష్ రావు ప్రభుత్వం పై వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు

ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు..




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 06 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లాతో పాటు ఎల్లారెడ్డి నియోజకవర్గం గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ వర్షాలు, వరదలతో తీవ్ర నష్టాన్ని చవి చూసిందని. రైతుల పంటలు మునిగి నాశనం కాగా, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడితే ఇటువైపు చూడని మాజీ మంత్రి హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వం పై వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అన్నారు. సోమవారం గాంధీభవన్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. ఈ కష్టకాలంలో ప్రజల బాధలో పాలుపంచుకోవాల్సిన సమయంలో హరీష్ రావు "కాంగ్రెస్ పార్టీని మట్టికలిపిస్తాం" అంటూ చేసిన వ్యాఖ్యలు ప్రజల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశాయి అన్నారు.కష్టాల్లో ఉన్న రైతుల దుఃఖాన్ని రాజకీయ లాభం కోసం వినియోగించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం అన్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో వరదల ప్రధాన కారణం ు మైనర్ ప్రాజెక్టులు , మైనర్ ఇరిగేషన్ వ్యవస్థల పట్ల గత ప్రభుత్వ నిర్లక్ష్యం. ఇరిగేషన్ మంత్రిగా ఉన్న హరీష్ రావు చిన్న ప్రాజెక్టుల అభివృద్ధి పట్ల అసలు దృష్టి పెట్టలేదు అని ఆరోపించారు. నాగిరెడ్డిపేట మండలంలోని పోచారం ప్రాజెక్ట్ సిల్ట్ రిమూవల్, స్ట్రెంథెనింగ్ పనులు సమయానికి చేయకపోవడం వల్లే ఈ వరదలు భారీ నష్టం కలిగించాయి అని అన్నారు. సుమారు 10,000 ఎకరాల పంటలు నష్టపోయాయి రైతులు తీవ్ర ఇబ్బందులకు గురైనట్లు తెలిపారు. పోచారం ప్రాజెక్ట్ పూర్తిగా కొట్టుకుపోయే పరిస్థితి నుండి మా పోచారం ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రాత్రింబవళ్లు కష్టపడి మట్టి సంచులు నింపి, త్రిలింగేశ్వర స్వామి దయతో కాపాడుకున్నారనీ అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై హరీష్ రావు చూపిన శ్రద్ధను ఎల్లారెడ్డి ప్రాంతంలోని మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులపై చూపలేదు. మాజీ ఎమ్మెల్సీ కవిత కూడా కాళేశ్వరం అవినీతి, హరీష్ రావు పాత్ర గురించి బహిరంగంగా వెల్లడించిన విషయం అందరికీ తెలిసిందే అని అన్నారు. మీరు నన్ను మీ కార్యక్రమానికి ఆహ్వానించి ఉంటే, నేను వచ్చి ఎల్లారెడ్డి ప్రజలకు మీరు చేసిన ద్రోహాన్ని చూపించి ఉండేవాడిని. మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల అభివృద్ధి లేకపోవడం మీ పాలన వైఫల్యం గుర్తు చేస్తుందన్నారు. 100 సంవత్సరాల చరిత్ర కలిగిన పోచారం ప్రాజెక్టును నేను కాపాడాను. ఇది ఎల్లారెడ్డి ప్రజల జీవనాధార ప్రాజెక్ట్ అని అన్నారు. మీ సొంత ఊరు నల్లమడుగులో ఒక చిన్న మోరీ కూడా సరిగా నిర్మించలేని బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే సురేందర్ ఈరోజు "వరల్డ్ బ్యాంకు పోయిందు " అంటూ చిల్లర కామెంట్లు చేస్తున్నారనీ విమర్శించారు. "గజరాజు పోతుంటే కుక్కలు మొరుగుతూనే ఉంటాయి" ు మేము ఎల్లారెడ్డి అభివృద్ధి దిశగా ముందుకు సాగుతాం, ఇలాంటి మాటలతో మాకు భయం లేదనీ అన్నారు.ఎల్లారెడ్డి ప్రజల అభివృద్ధి కోసం ఎంత కష్టమైనా, ఎంత దూరమైనా పోవడానికి సిద్ధంగా ఉన్నాను ప్రజలకు భరోసా ఇచ్చారు. మా సీఎం రేవంత్ రెడ్డి గారు అన్ని విధాలుగా ప్రోత్సహిస్తూ, మార్గదర్శనం చేస్తున్నారు అని అన్నారు. ఆయన నాయకత్వంలోనే ఎల్లారెడ్డి ప్రజల అభివృద్ధి కోసం కృషి కొనసాగుతుంది అన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసినట్టు పుత్ర రత్నాల" కుటుంబ సభ్యులకు మాత్రమే హక్కులు కల్పించే దొర పరిపాలన ఇక ఉండదు. ప్రజలే అధికారం, ప్రజలకే ప్రాధాన్యం అని అన్నారు.

# అక్కడ స్టే ఇవ్వకుంటే, ఇక్కడకు వస్తారా....



బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్ను కొట్టివేసిన సుప్రీంకోర్టు....

**న్యూఢిల్లీ అక్టోబర్ 6. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీల రిజర్వేషన్లకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్ను సోమవారం నాడు సుప్రీంకోర్టు తిరస్కరించింది. వంగ గోపాల్ రెడ్డి రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ఇవ్వడాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం పాఠకులకు తెలిసిందే. ఈ నేపథ్యంలోనే తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించిందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవోను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ను దేశ అత్యున్నత సర్వోన్నత న్యాయస్థానం సోమవారం నాడు కొట్టివేసింది. ఈ అంశంపై ఇప్పటికే హైకోర్టులో విచారణ జరుగుతున్నందున తాము జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం రిజర్వేషన్లకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్ పై విచారణ చేపట్టింది. ఈ అంశం హైకోర్టు లో విచారణలో ఉండగా ఇక్కడికి ఎందుకు వచ్చారని పిటిషనర్ తరపు న్యాయవాదిని ప్రశ్నించింది. దీనికి న్యాయవాది బదులు ఇస్తూ, హైకోర్టు స్టే ఇచ్చేందుకు నిరాకరించిందని న్యాయస్థానానికి తెలిపారు. అక్కడే స్టే ఇవ్వడానికి నిరాకరిస్తే, ఇక్కడికి వస్తారా అని వ్యాఖ్యానిచ్చిన ధర్మాసనం, కేసు హైకోర్టులో పెండింగ్లో ఉన్నందున విచారణకు స్వీకరించలేమని చెబుతూ పిటిషన్ను తిరస్కరించింది. స్థానిక సంస్థల ఎన్నికలలో ఎస్సి, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు మొత్తం 50 శాతానికి మించకూడదన్న సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధంగా తెలంగాణ ప్రభుత్వం జీవో జారీ చేసిందని వంగ గోపాల్ రెడ్డి తన పిటిషన్ లో ఆరోపించారు. ఎస్సీలకు 15%, ఎస్టీలకు 10 శాతం, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంతో మొత్తం కోట 67 శాతానికి చేరిందని, ఇది చట్ట విరుద్ధమని పిటిషనర్ పేర్కొన్నారు. జీవో నెంబర్ 9ని తక్షణమే రద్దు చేయాలని ఆయన కోరారు. ఈ పిటిషన్ లో మాధవరెడ్డి, చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్నలు కూడా ఇంప్లీడ్ అయ్యారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సెప్టెంబర్ 26న జీవో నెంబర్ 9ను జారీ చేసి, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు అవకాశం కల్పించింది. ఈ జీవో ఆధారంగానే రాష్ట్ర ఎన్నికల సంఘం అక్టోబర్ 9 నుండి 11 వరకు ఐదు దశలలో ఎంపీటీసీ, జడ్పిటిసి సభ్యులు, సర్పంచులు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యుల ఎన్నికల కోసం షెడ్యూల్ను ప్రకటించింది. సుప్రీంకోర్టు తీర్పు ప్రభుత్వానికి పెద్ద ఊరట కలిగించింది అని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.....

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేసే సిపిఎం అభ్యర్థులను గెలిపించండి

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి....




**ఆలేరు అక్టోబర్ 6. (అఖండభూమి న్యూస్):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేసే సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించి, గ్రామాల అభివృద్ధి పథంలో దూసుకు వెళ్లేందుకు ప్రజలు సహకరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం ప్రజలను కోరారు. సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు పట్టణ కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో జరిగిన మండల, పట్టణ కమిటీ సమావేశానికి సుధాగాని సత్య రాజయ్య అధ్యక్షత వహించగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పేద ప్రజలు, కూలీలు, రైతులు, కార్మికులు, వృత్తిదారుల పక్షాన నిరంతరం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సిపిఎం నాయకులు పనిచేస్తున్నారని చెప్పారు. నేటి వరకు సిపిఎం పార్టీ ప్రతినిధులుగా ఎన్నికైన నాయకులు ఇలాంటి అవినీతి, అక్రమాలకు తావు లేకుండా, తమ పరిధిలోని ప్రాంతాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేసి, ప్రజల హృదయాలలో ప్రత్యేక స్థానం సంపాదించారని అన్నారు. ప్రస్తుత ఎన్నికలలో ధన, కుల, మతాలను అడ్డుపెట్టుకొని గెలిచేందుకు వస్తున్న నాయకులను గుర్తించి, తగిన బుద్ధి చెప్పాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు. గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించి, అన్ని రంగాలలో అభివృద్ధి చెందులకు దోహదపడాలని ఈ సందర్భంగా ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్, కార్యదర్శి వర్గ సభ్యులు నల్లమాస తులసయ్య, పిక్క గణేష్, దాసి శంకర్, మండల నాయకులు సంగి రాజు, మిట్ట శంకరయ్య, అందే అంజయ్య, మద్దేబోయిన ఉప్పలయ్య, తీగల వెంకటేష్, బోడ హనుమంతు, కూరాకుల మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు....

## మాదిగ మాల ఉప కులాల అలయ్ బలయ్





**నల్గొండ అంబేద్కర్ భవన్ అక్టోబర్ 06 (అఖండ భూమి న్యూస్):** మహనీయుల ఆశయ సాధన సేవా సంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న పలు అంబేద్కర్ సంఘాల ప్రతినిధులకు, దళిత ఉద్యమకారుల సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది విడిపోతా పడిపోతాం కలిసి ఉంటే నిలబడతామని ఏకైక లక్ష్యంతో అంబేద్కర్ ఆశయా లను పరిపూర్ణం చేసేందుకు దళిత కులాల ఆత్మీయ సమ్మేళనాన్ని మరియు అంబేద్కర్ వారసుల అలాయ్ బలాయ్ కార్యక్రమం త్వరలో నిర్వహిస్తున్నామని దళిత సంఘాల ప్రతినిధులు తెలిపారు. ఉద్యమాలని దళిత సంక్షేమాన్ని కార్యక్రమాలను ముందుకు తీసుకుపోయేందుకు, దళిత కులాలకు జరుగుతున్న నష్టాలను నివారించేందుకు అందరూ ఏకం కావలసిన అవసరం ఉందని పలువురు దళిత నేతలు ప్రత్యక్షంగా పాల్గొని సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో . మాస్ రాష్ట్ర కన్వీనర్ పెరిక కరణ్ జయరాజ్, గౌరవ అధ్యక్షులు కత్తుల షణ్ముఖ కుమార్, సీనియర్ అడ్వకేట్ సలహాదారుడు ఎండి నజీర్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్య శ్రీనివాస్, మాల మహానాడు నేషనల్ స్టీరింగ్ కమిటీ మెంబర్ గోలి సైదులు, మాస్ జిల్లా అధ్యక్షులు కత్తుల జగన్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కత్తుల తులసీదాస్, జిల్లా ఉపాధ్యక్షులు వంటెపాక యాదగిరి, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అద్దంకి రవీందర్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కొండేటి వెంకట్, మాస్ నియోజకవర్గ అధ్యక్షులు చింత శివరామకృష్ణ, మాస్ పట్టణ అధ్యక్షులు ఇరిగి ప్రసాద్, అధికార ప్రతినిధి పెరిక అంజయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కత్తుల సన్నీ, మాస్ పట్టణ ఉపాధ్యక్షులు రేడపాక విజయ్, మాస్ పట్టణ ఉపాధ్యక్షులు కాశీనాథ్, %ఋాఖీ% జిల్లా అధ్యక్షులు పుల్లెంల సందీప్, మాస్ పట్టణ సెక్రెటరీ బుర్రి స్వామి. తదితరులు పాల్గొన్నారు.

## పొరపాటున డబ్బు పంపించారా? వెంటనే ఇలా చేయండి ..!




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 06 (అఖండ భూమి న్యూస్):** చాలా మంది పొరపాటున ఒకరికి బదులు మరొకరికి డబ్బులు పంపిస్తుంటారు. అలాంటి సమయంలో కంగారు పడకుండా వెంటనే ట్రాన్సాక్షన్ స్క్రీన్ షాట్ తీసుకోండి. గూగుల్ పేలో పంపితే ఈ నంబర్‌కి కాల్ చేయండి %-% 18004190157, ఫోన్‌పేలో పంపితే %-% 08068727374 నంబర్‌కి సంప్రదించండి. పేటీఎంలో పంపితే %-% 01204456456 నంబర్‌కి కాల్ చేయండి. బి హెచ్ ఐ ఎం యాప్ ద్వారా పంపితే %-% 18001201740 నంబర్‌కి సంప్రదించండి. ? ?? మీ సమస్యను స్పష్టంగా వివరించండి. వారు మీ డబ్బు తిరిగి అకౌంట్‌కి వచ్చేలా చర్యలు తీసుకుంటారు. లేదా ఎన్ పి సి ఐ.వెబ్‌సైట్‌లో కూడా కంప్లైంట్ ఇవ్వవచ్చు.

## అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వృద్ధునికి ప్లేట్ లెట్స్ అందజేత

సకాలంలో రక్తదానం చేసిన రక్తదాతలకు అభినందన

ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 06 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండలం పరమల్ల గ్రామానికి చెందిన నారాయణ (68) కు అత్యవసరంగా ప్రభుత్వ వైద్యశాల కామారెడ్డి లో మూడు యూనిట్ల తెల్ల రక్త కణాలు అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ను సంప్రదించడంతో రక్తదాతలు రాకేశ్,మణికంఠ,జగదీశ్వర చారి ల సహకారంతో తెల్ల రక్తకణాలను కాలంలో అందజేయడం జరిగిందని అన్నారు.ఒక వ్యక్తి చేసే రక్తదానంతో ముగ్గురు ప్రాణాలను కాపాడవచ్చు అని ఒక యూనిట్ రక్తం నుండి ప్లాస్మా,తెల్ల రక్త కణాలు ఎర్ర రక్త కణాలను వేరు చేయడం జరుగుతుందని అన్నారు. రక్తదానం పట్ల ఉన్న అపోహలను తొలగించుకొని ప్రాణాలను కాపాడడానికి ముందుకు రావాలని రక్తదానం చేసిన రక్త దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు జమీల్ హైమద్,ఉపాధ్యక్షులు పర్ష వెంకటరమణ లు పాల్గొనడం జరిగింది.

# స్కీం వర్కర్ల సమస్యలను గుర్తించి, పరిష్కరించాలి

**సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి....**

**తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన ఐఎఫ్టియు ప్రతినిధి బృందం....**



**ఆలేరు అక్టోబర్ 6. (అఖండభూమి న్యూస్):** వివిధ ప్రభుత్వ రంగాలలో సంవత్సరాల తరబడి పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్, స్కీం వర్కర్ల సమస్యలను గుర్తించి, సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలని ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు రాచకొండ జనార్ధన్, జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, ప్రధాన కార్యదర్శి గడ్డం నాగరాజు లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు తహసిల్దార్ ఆంజనేయులుకు వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, స్కీం వర్కర్లను వెంటనే శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అన్ని రంగాలలో పనిచేస్తున్న వారికి కనీస వేతనాన్ని 26 వేల రూపాయలు నిర్ణయించి, అమలు చేయాలని కోరారు. షెడ్యూల్డ్ ఎంప్లాయ్మెంట్ జీవోలను వెంటనే విడుదల చేసి, అమలు చేయాలని డిమాండ్ చేశారు. 75 కు పైగా షెడ్యూల్ ఎంప్లాయిమెంట్ సవరణ జీవోల విడుదలకు సంబంధించి గత బిఆర్ఎస్, నేటి కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆరోపించారు. ప్రభుత్వాల నిర్లక్ష్యం వలన ఎంప్లాయిమెంట్ జీవోల మీద ఆధారపడిన ఒక కోటి 20 లక్షల మంది కార్మికులు సామాజికంగా, ఆర్థికంగా, మానసికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, స్కీం వర్కర్లుగా పనిచేస్తున్న కార్మికులను 12 గంటలు పని చేయించుకుంటున్నారని చెప్పారు. పని భారంతో వారు అనారోగ్యానికి గురై, మానసిక వేదనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీరి వేతనం ఆయా ప్రభుత్వ రంగ సంస్థలలో చాకిరి చేయడానికి సరిపోతుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, స్కీం వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం లేదని ఆరోపించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండు సంవత్సరాలు పూర్తి అయినా నేటి వరకు ఎంప్లాయ్మెంట్ సభ్యులు జీవోలను విడుదల చేయడం లేదని అన్నారు. కనీస వేతనం పెంచి, కార్మికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెల్లిందని ఆరోపించారు. వెంటనే కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సత్వర చర్యలు తీసుకొని, అమలు చేయకుంటే ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కళ్లెపు చంద్రయ్య, పంజాల మురళి, భూష శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు....

# పగుళ్లు పట్టిన వంతెనను తొలగించి, నూతన బ్రిడ్జిని నిర్మించాలి



**బిఆర్ఎస్ డిమాండ్....**

**ఆలేరు అక్టోబర్ 6. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు నియోజకవర్గ కేంద్రం నుండి సిద్దిపేట వెళ్లే రహదారిలోని కొలనుపాక గ్రామ సమీపంలో గల పెద్దవాగు కల్వర్టు పగుళ్లు పడడంతో ప్రయాణికులు అనేకమంది, రాకపోకలు కొనసాగించడానికి ఇబ్బందులు పడుతున్నారని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి, మండల అధ్యక్షులు గంగుల శ్రీనివాస్ యాదవ్ లు అన్నారు. సోమవారం నాడు బిఆర్ఎస్ నాయకులతో కలిసి వారు బ్రిడ్జిని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రహదారిపై నుండి నిత్యం వేలాది మంది రాకపోకలు కొనసాగిస్తున్నారని చెప్పారు. రెండు, మూడు జిల్లాలను కలిపే మార్గంలోని ఈ వాగు లోని కల్వర్టు ప్రమాదకర స్థితికి వెళ్లడం వలన, ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన వ్యక్తం చేశారు. ఆలేరు మండలంలోని కొలనుపాక నుండి జనగాం, సిద్దిపేట, కరీంనగర్ లాంటి జిల్లాలకు వెళ్లేందుకు ప్రధాన రహదారిగా ఉన్న ఈ మార్గంలోని కల్వర్టు దాదాపు 50 సంవత్సరాల క్రితం నిర్మించిందని గుర్తు చేశారు. ప్రస్తుతం ఆ బ్రిడ్జి పగుళ్లు పడడంతో ప్రయాణికులు అనేకమంది, తమ వాహనాలు అదుపుతప్పి పడిపోవడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. మాజీ పార్లమెంటు సభ్యులు, ప్రస్తుత రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెంటనే స్పందించి, బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. లేకుంటే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మామిడాల ఆంజనేయులు, జూలుకుంట్ల రామ్ గోపాల్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

# కల్తీమద్యంపై జగన్ చేస్తున్న విషప్రచారం... తన స్వప్రయోజనాలు, కుత్సిత రాజకీయాల్లో భాగమే : ప్రత్తిపాటి


**ప్రజల ప్రాణాలు తీయడానికే వారు తనకు అధికారమిచ్చారన్నట్టు జగన్ ఐదేళ్లు అడ్డగోలుగా దుర్మార్గాలకు పాల్పడ్డాడు...**

**తన హాయాంలో జరిగిన రైతు, రైతుకూలీలు, నిరుద్యోగుల ఆత్మహత్యలపై జగన్ స్పందించాలి**

**2022లో జంగారెడ్డిగూడెంలో సంభవించిన కల్తీ మద్యం మరణాలపై నాడు జగన్ ఏం చర్యలు తీసుకున్నాడో ప్రజలకు సమాధానం చెప్పాలి**

**కల్తీ మద్యం మరణాల్ని అసెంబ్లీ సాక్షిగా సహజమరణాలుగా చిత్రీకరించి, తనకు అంటిన పాపాన్ని జగన్ కడిగేసుకునే ప్రయత్నం చేయలేదా?**

**తన హాయాంలో జరిగిన రైతు, రైతుకూలీలు, నిరుద్యోగుల ఆత్మహత్యల్ని బహిర్గతం చేసిన ఎన్.సీ.ఆర్.బి నివేదికపై జగన్ స్పందించాలి**



**చిలకలూరిపేట అక్టోబర్ 06 (అఖండ భూమి న్యూస్):** తన స్వప్రయోజనాల కోసం జగన్ ప్రతి అంశాన్ని రాజకీయం చేసి లబ్ధి పొందాలని చూస్తున్నాడు. ప్రజాసమస్యల పరిష్కారంలో, వారికి అందించే సంక్షేమ పథకాల్లో కూటమిప్రభుత్వం ఎంత చురుగ్గా పనిచేస్తోందో, ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే, ప్రజలకు చెడుచేసే ఎటువంటి ఘటనలు, అంశాలపై అయినా అంతే వేగంగా స్పందిస్తోంది. తర, తమ బేధాలు లేకుండా ప్రజలకు కీడు చేసేవారిని కఠినంగా శిక్షిస్తామని ఇప్పటికే ప్రజా ప్రభుత్వం పలుమార్లు నిరూపించుకుంది. తాజాగా అన్నమయ్య జిల్లా ములకలచెరువు కల్తీమద్యం ఘటనపై కూడా ప్రభుత్వం చాలా వేగంగా చర్యలకు ఉపక్రమించింది. జగన్ అవకాశవాద రాజకీయాలకు తావులేకుండా వెంటనే చర్యలు చేపట్టింది. కల్తీ మద్యం తయారీ కేసులో 14 మంది పాత్ర ప్రమేయాన్ని గుర్తించిన పోలీస్ శాఖ, 10మందిని అరెస్ట్ చేయడం జరిగింది. ఆరోపణలు ఎదుర్కొంటున్న టీడీపీనేతలైన జయచంద్రారెడ్డి, సురేంద్ర నాయుడుల ప్రమేయంపై ప్రభుత్వం దర్యాప్తునకు ఆదేశించింది. నిజానిజాలు బహిర్గతం కాకముందే వారి పేర్లు కల్తీమద్యం వ్యవహారంలో బయటకు వచ్చినవెంటనే వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. ఇంత జరిగినా జగన్మోహన్ రెడ్డి తన అవకాశవాద, విద్వేష రాజకీయాలు వదలడం లేదు.

**జగన్ జంగారెడ్డి గూడెం కల్తీమద్యం మరణాలపై పెదవి విప్పాలి**

2022లో ఏలూరు జిల్లా జంగారెడ్డి గూడెంలో సంభవించిన కల్తీమద్యం మరణాలకు ఎవరు కారకులో, నాడు జరిగిన ఘటనపై ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్న జగన్ ఏం చర్యలు తీసుకున్నాడో, తన చేతికి మట్టి అంటకుండా నిజాలను ఎలా కప్పెట్టాడో ఆయనే ఇప్పుడు ఒకసారి ప్రజలకు చెబితే బాగుంటుంది. అదే విధంగా ఇటీవల విడుదలైన ఎన్.సీ.ఆర్.బీ నివేదిక, ప్రమాదమరణాలు-ఆత్మహత్యల సమాచార నివేదిక-2023 లోని ఆధారాలతో కూడిన వాస్తవాలపై కూడా జగన్ స్పందించాలి. తనపాలనలో బతుకుభారమై, పూటగడవడమే కష్టమై తనువు చాలించిన రైతులు, రైతుకూలీలు, నిరుద్యోగుల జీవితాలను తనను ఏవిధంగా బలితీసుకున్నది జగన్ చెప్పాలి. తన పాలన రైతులకు స్వర్ణయుగమని చెప్పుకునే జగన్ .. తనహాయాంలో వారానికి నలుగురు రైతులు, రోజుకు ఇద్దరు కౌలురైతులు ఎందుకు ఆత్మహత్యలు చేసుకున్నాడో ప్రజలకు సమాధానం చెప్పాలి.

**జగన్ ధనదాహం వల్లే జంగారెడ్డి గూడెం ఘటనలో 27మంది బలయ్యారు.**

ముఖ్యమంత్రిస్థానంలో ఉండి ప్రజల ప్రాణాలు పోతాయనే కనీస ఆలోచన లేకుండా కేవలం ధనదాహంతో కల్తీ, హానికరమైన విషపూరిత మద్యాన్ని ప్రోత్సహించిన ఘనుడు జగన్మోహన్ రెడ్డి. ములకలచెరువు కల్తీమద్యం ఘటనపై చంద్రబాబు సత్వరమే స్పందించి, సొంతపార్టీ వారిని కూడా ఉపేక్షించకుండా చర్యలు తీసుకున్నారు. అదే స్థాయిలో జగన్ ఆనాడు ముఖ్యమంత్రి హోదాలో స్పందించారా? 2022 మార్చి 9 నుంచి 12 వరకు రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమైన అంశాన్ని జగన్ అసెంబ్లీసాక్షిగా నీరుగార్చాడు. కల్తీ మద్యం కాటుకు 27 మంది అమాయకులు బలైతే. వారి మరణాలన్నీ సహజమరణాలుగా చిత్రీకరించి తన చేతులకు అంటిన పాపాన్ని జగన్ కడిగేసుకునే ప్రయత్నం చేశాడు. ముఖ్యమంత్రిననే విషయం మర్చి.. స్వప్రయోజానాలు, దురాశతో హానికారక విషపూరిత మద్యం అమ్మి 3,500 కోట్ల కుంభకోణానికి కారకుడయ్యాడు. వారి ప్రాణాలు తీయడానికే ప్రజలు తనకు అధికారమిచ్చారన్నట్టు విచ్చలవిడి దురాగతాలకు పాల్పడ్డాడు. జంగారెడ్డిగూడెం ఘటనలో కల్తీ మద్యం తాగిన కొద్ది గంటల వ్యవధిలోనే తీవ్రమైన కడుపునొప్పి.. చూపు కోల్పోవడం.. వాంతులు, తల తిరగడం, ముఖం నల్లగా మారడం వంటి లక్షణాలతో పోయిన ప్రాణాలన్నీ సహజ మరణాలు ఎలా అయ్యాయో జగన్ ఇప్పటికైనా నోరువిప్పాలి. చనిపోయిన వారి కుటుంబాలు రోడ్డునపడినా, బాధితులంతా తమవారు కల్తీమద్యం వల్లే చనిపోయారని గగ్గోలు పెట్టినా ఆనాడు జగన్ మాటమాత్రంగా కూడా వారి వేదనపై స్పందించలేదు. అలాంటి వ్యక్తి నేడు ప్రతి అంశాన్ని రాజకీయం చేసి, ప్రతి ఘటనకు ప్రభుత్వాన్ని బాధ్యురాలిని చేస్తూ తన పబ్బం గడుపుకునే ప్రయత్నాలు చేయడం ఆయన కుహనా రాజకీయాలు, కుత్సిత రాజకీయాల్లో భాగమనే చెప్పాలి." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనద్వారా జగన్ పై ఆగ్రహం వ్యక్తంచేశారు.

# మా సమస్యలు వినండి సారూ!!

**లివిటి వలస గిరిజనుల వేడుకోలు.**



**అనంతగిరి,అక్టోబర్ 06 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి జిల్లా,అనంతగిరి మండలం,ఎన్.ఆర్.పురం పంచాయతీ పరిధిలో గల లివిటి వలస గ్రామంలో అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నమని గిరిజనులు తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ..ప్రభుత్వాలు ఎన్ని మారినా మా గ్రామాలకు రోడ్డు మంచినీటి సదుపాయం కల్పించట్లేదని వాపోయారు.గ్రామ పరిసరాలలో తాగడానికి నీరు దొరకడం లేదని ఈ వర్షాకాలంలో వర్షపు నీళ్ల త్రాగి అనేకమంది ప్రజలు అనారోగ్యం పాలవుతు న్నారన్నారు,అలాగే పిల్లలు స్కూల్ కి వెళ్ళాలన్న రోడ్డు లేక రాళ్లరోడ్డులో నడవలేకపోతున్నారని తెలిపారు.మా బాధలు, సమస్యలపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయం చేయాలని కోరారు.


# పేద రోగులకు ఉపశమనంగా సీఎం రిలీఫ్ ఫండ్.



**ఆలమూరు, అక్టోబర్ 6( అఖండ భూమి న్యూస్):** ఎన్టీఆర్ వైద్య సేవ, హెల్త్ ఇన్సూరెన్స్ కవరేజ్ పేద, మధ్యతరగతి వర్గాలకు చెందినవారికి సీఎం రిలీఫ్ ఫండ్ అండగా నిలుస్తుందని ఆలమూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఈదల సత్తిబాబు వ్యాఖ్యానించారు. సోమవారం రావులపాలెం క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు చేతుల మీదుగా ఆలమూరు మండలానికి చెందిన 13 మందికి రూ.7,78,329ల విలువైన చెక్కులను అందజేశారని ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చాక కొత్తపేట నియోజకవర్గంలో ఇప్పటికే 21 దఫాలుగా చెక్కులు పంపిణీ జరిగిందన్నారు. నియోజకవర్గంలోని పేద, మధ్యతరగతి రోగులకు ఎమ్మెల్యే బండారు ఎంతగానో చేయూత అందిస్తున్నారని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు.

# రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం...

**పట్టణంలో జీఎస్టీ పై శానిటేషన్ అధికారుల అవగాహన కార్యక్రమం...**



**చిలకలూరిపేట అక్టోబర్ 06 (అఖండ భూమి న్యూస్):** పట్టణంలో సోమవారం నాడు జీఎస్టీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ జీఎస్టీ %-% సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా ఈ నేడు పట్టణంలోని ఒకటవ డివిజన్ పరిధిలో ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించారు.శానిటరీ ఇనస్పెక్టర్ సి.హెచ్. రమణారావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. జీఎస్టీ ప్రయోజనాలు, ప్రభుత్వ విధానాల గురించి వివరించారు. ప్రజల్లో పన్నుల చెల్లింపులో పారదర్శకత, సేవింగ్స్ విధానాల ప్రాముఖ్యతను వివరించారు. జీఎస్టీ ద్వారా రాష్ట్ర అభివృద్ధికి ప్రతి పౌరుడి భాగస్వామ్యం అవసరమని పేర్కొని, ప్రజల సహకారంతో సూపర్ జీఎస్టీ కార్యక్రమాన్ని విజయవంతం చేసుకుందామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సచివాలయాల శానిటేషన్ సెక్రటరీలు, మేస్త్రులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# లంగు పర్తి సెక్టార్ లో పోషణ మహా వారోత్సవాలు




**అనంతగిరి, అక్టోబర్ 06 (అఖండ భూమి న్యూస్):** అనంతగిరి మండలం లంగు పర్తి పంచాయతీ పులుసు మామిడి,పెదబయలు అంగన్వాడీ కేంద్రంలో8వ పోషణ మహా వారోత్సవాలలో భాగంగా సూపర్ వైజర్ కే.విమలకుమారి ఆధ్వర్యంలో పోషణ మహావారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా సూపర్ వైజర్ విమల కుమారి,ఏ.ఎన్.ఎం లీలావతి మాట్లాడుతూ...పోషణ మహా వారోత్సవాలు వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు. తల్లులు,పిల్లలు పౌష్టికాహర అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తూ పోషకాలగురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు డి. వసుందరదేవి వి.కొండమ్మ, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యేలు



**హైదరాబాద్ అక్టోబర్ 6. (అఖండభూమి న్యూస్):** విజయదశమి శుభాకాంక్షలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యేలు మర్యాదపూర్వకంగా కలిసి తెలిపారు. సోమవారం నాడు హైదరాబాదులోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసినవారు, శాలువాలు కప్పి, విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు....

## కూతురు ప్రేమ వివాహంతో తండ్రి బలవన్మరణం



**మోత్కూర్ అక్టోబర్ 6. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, మోత్కూర్ మండల కేంద్రంలోని సాయిబాబా కాలనీకి చెందిన ఇంద్రాల మల్లయ్య ఆదివారం రాత్రి ఉరి వేసుకుని, బలవన్మరణం పొందారు. వివరాల్లోకి వెళితే ఐదు నెలల క్రితం తన కూతురు ప్రేమ వివాహం చేసుకొని వెళ్లడంతో, మానసిక విధులకు గురైన ఆయన ఈ దారుణానికి ఒడిగట్టినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. తన నివాసంలో ఎవరూ లేని సమయంలో ఈ సంఘటన జరిగినట్లు చెప్పారు. సమాచారం అందుకున్న పోలీసులు కే నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు....

## అక్టోబర్ 22న శబరిమలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము




**తిరువనంతపురం అక్టోబర్ 6. (అఖండభూమి న్యూస్):** అక్టోబర్ నెలలో మిగిలిన రోజులకు సంబంధించిన వర్చువల్ స్లాట్ లు రేపు విడుదల అవుతాయి. తుల మాస పూజ చివరి రోజున పురస్కరించుకొని రాష్ట్రపతి ద్రౌపది మురుము అక్టోబర్ 22న శబరిమల ఆలయాన్ని సందర్శించనున్నారు. అక్టోబర్ 22 నుండి 24 వరకు ఆమె రెండు రోజుల పాటు కేరళ పర్యటనలో భాగంగా ఈ సందర్శన ఉంటుందని అధికార వర్గాలు తెలిపాయి. రాష్ట్రపతి అక్టోబర్ 22 మధ్యాహ్నం కొచ్చిన్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంటారని అధికార వర్గాలు చెప్పాయి. అక్కడి నుండి ఆమె నిలకల్కలు వెళ్లి, సాయంత్రం దర్శనం కోసం శబరిమల వెళ్తారు. కొండ ఆలయ సందర్శన తర్వాత, రాష్ట్రపతి ముర్ము రాష్ట్ర రాజధానిలో తన సందర్శన కొనసాగించడానికి అదే రాత్రి తిరువనంతపురం వెళ్తారని అధికార వర్గాలు తెలిపారు. శబరిమలకు రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లు, భద్రత చర్యలు సజావుగా జరిగేలా ఆలయ అధికారులు, రాష్ట్ర అధికారులతో సమన్వయం చేసుకొని, ముందుకు సాగాలని ప్రభుత్వం సూచించింది....

## పల్లె దవఖానాను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**రాజపేట అక్టోబర్ 6. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, రాజపేట మండలంలోని చల్లూరు గ్రామంలోని పల్లె దవఖానాను సోమవారం నాడు జిల్లా కలెక్టర్ హనుమంతరావు అకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వైద్యం కోసం పల్లె దవాఖానకు వచ్చి వైద్యం చేయించుకుని, మందులు పొందుతున్న విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. దవఖాన చుట్టూ పిచ్చి మొక్కలు వేపుగా ఉండడంతో పిచ్చి మొక్కలను వెంటనే తొలగించాలని ఆదేశించారు. హాస్పటల్ పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ఈ సందర్భంగా ఆయన గ్రామపంచాయతీ కార్యదర్శి ఆదేశించారు.....

## ఆటో డ్రైవర్ మరణం బాధాకరం....

**మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి....**

**సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డిమాండ్...**



**యాదగిరిగుట్ట అక్టోబర్ 6. (అఖండభూమి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో ఆటో డ్రైవర్ల కుటుంబాలు అనేక ఇబ్బందులు పడుతున్నాయని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాచకొండ జనార్ధన్ అన్నారు. సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా, యాదగిరిగుట్ట మండలంలోని కాచారం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ రహమతుల్లా ఆకస్మిక మరణం పొందిన విషయం తెలుసుకున్న ఆయన ప్రజా సంఘాల నాయకులతో కలిసి, రహమతుల్లా భౌతిక దేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. అనంతరం మాట్లాడుతూ రహమతుల్లా కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఐఎఫ్టియు లో చేరి ఆటో డ్రైవర్ల సమస్యలపై అనేక ఉద్యమాలు నిర్మించారని గుర్తు చేశారు. ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో, ఆటో డ్రైవర్ల కుటుంబాలు అర్ధాకలితో అలమటించాల్సిన పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. రహమతుల్లా కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకొని, మెరుగైన ఆర్థిక సహకారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి, జిల్లా అధ్యక్షులు కళ్లెపు అడివయ్య, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సీనియర్ నాయకులు ఒగ్గ మల్లయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు, రహమతుల్లా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

## సుప్రీంకోర్టులో సి జే ఐ గవాయిపై దాడికి యత్నించిన న్యాయవాది

**అప్రమత్తమైన భద్రత సిబ్బంది...**



**న్యూఢిల్లీ అక్టోబర్ 6. (అఖండభూమి న్యూస్):** దేశంలోనే అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో సిజేఐ గవాయిపై ఓ న్యాయవాది దాడికి యత్నించారు. ఓ కేసు విచారణలో భాగంగా న్యాయవాది, న్యాయమూర్తి దయాస్ వద్దకు వెళ్లి ఆయనపై వస్తువును విసిరేందుకు ప్రయత్నం చేశారు. ఈ విషయాన్ని పసిగట్టిన భద్రతా సిబ్బంది వెంటనే అడ్డుకొని, ఆయనను బయటికి వెళ్లారు. ఈ సందర్భంగా న్యాయవాది సనాతన ధర్మాన్ని వ్యతిరేకించే ఎవరిని వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. ఈ ఘటనపై సిజెఐ స్పందిస్తూ మిగతా న్యాయవాదులను కేసు విషయంలో తమ వాదనలను వినిపించాలని సూచించారు. ఇలాంటి ఘటనలు నన్ను ప్రభావితం చేయమని స్పష్టం చేశారు......

## బిసి రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో ముగిసిన విచారణ....



**న్యూఢిల్లీ అక్టోబర్ 6. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్ల అంశం హైకోర్టులో ఉండగా, సుప్రీంకోర్టుకు ఎందుకు వచ్చారని సుప్రీంకోర్టు న్యాయస్థానం పిటిషన్ దారుని ప్రశ్నించింది. బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్ కొట్టివేసిన సుప్రీంకోర్టు. బిసి రిజర్వేషన్ల అంశాన్ని హైకోర్టులోనే తెలుసుకోవాలని సూచించింది.....

# పేద విద్యార్థినికి ల్యాప్ టాప్ అందజేత.



**ఆలమూరు, అక్టోబర్ 6( అఖండ భూమి న్యూస్):** ఆర్థిక ఇబ్బందుల వల్ల మెరిట్ విద్యార్థి చదువు ఆగిపోకూడదని ఆలమూరు మండలం మడికి గ్రామానికి చెందిన ఎన్నారై అత్తిలి రమష్ బడుగువానిలంక గ్రామానికి చెందిన కోమలి రమాదేవిని దత్తత తీసుకుని చదివిస్తున్నారు. పదో తరగతి వరకు చెముడులంక హైస్కూల్లో చదివి మెరుగైన ఫలితాలు సాధించి ఆర్థిక స్తోమత లేక చదువును ఆపేసిన విద్యార్థిని ఉన్నతి చదువులు చదివించే బాధ్యతలను రమేష్ తీసుకున్నారు. అందులో భాగంగా ఆ విద్యార్థికి అవసరమైన లాప్ టాప్ ను అందజేశారు. అమెరికాలో ఉండే రమేష్ తన బాల్య మిత్రులు చిట్టూరి చిట్టిబాబు,చెక్కపల్లి వీర్రాజు, చెల్లబోయిన వీర వెంకట సత్యనారాయణ,సోదరుడు అత్తిలి వెంకట్రావు ద్వారా ఆ విద్యార్థికి లాప్ టాప్ ను అందజేశారు.

# నర్సిపూడి లో ఘనంగా అమ్మవారి నిమజ్జనం.



**ఆలమూరు, అక్టోబర్ 6(అఖండ భూమి న్యూస్):** ఆలమూరు మండలం నర్సిపూడి పడమర వీధి రామాలయం వద్ద వెలసిటువంటి శ్రీ దుర్గాదేవి అమ్మవారు దేవీ నవరాత్రుల్లో భాగంగా ఆదివారం ఉదయం నుండి గ్రామంలో అంగరంగ వైభవంగా డోలు సన్నాయి మేళంతో భాజా భజంత్రీలతో బ్యాండ్ మేళం తో తీన్మార్ డప్పులతో పురవీధుల్లో జనసందోహం నడుమ ఘనంగా దుర్గాదేవి అమ్మవారిని ఊరేగించారు. ఈ ఊరేగింపులో గ్రామ ప్రజలు భక్తులు తమకు తోచిన విరాళాలు ఇచ్చి అమ్మవారి దర్శనం చేసుకొని అమ్మవారి ఆశీస్సులు తీసుకోని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.అనంతరం అమ్మవారి నిమజ్జనం నిర్వహించారు.ఈ సందర్భంగా దుర్గాదేవి కమిటీ వారు మాట్లాడుతూ ఈ నవరాత్రులు గత 48 సంవత్సరాల నుండి జరుపుతున్నామని చెప్పారు. అమ్మవారు ఊరేగింపు ఇంత ఘనంగా జరిపినటువంటి గ్రామ ప్రజలకు భక్తులకు,ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసిన పోలీసువారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ప్రతి సంవత్సరం దేవీ నవరాత్రుల గ్రామ ప్రజల సహాయ సహకారాలతో ఎంతో ఘనంగా నిర్వహిస్తామన్నారు.

# దోషులను కఠినంగా శిక్షించాలి



**పుల్లల చెరువు అక్టోబర్ 06 (అఖండ భూమి న్యూస్):** చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం దేవలంపేట గ్రామంలో అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం చుట్టూ పెట్రోల్ పోసి నిప్పు పెట్టిన ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈ ఘటనను ఖండిస్తూ పుల్లల చెరువు మండల కేంద్రంలో సోమవారం వైసీపీ రాష్ట్ర ఎస్సీసెల్ జాయింట్ సెక్రటరీ లింగంగుంట్ల రాములు నేతృత్వంలో దళిత సంఘాలు, రాజకీయ పార్టీలు, పెద్ద సంఖ్యలో ప్రజలు అంబేద్కర్ సెంటర్ వద్ద గుమికూడి, నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు.ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ అంబేద్కర్ మా గౌరవ చిహ్నం. విగ్రహ ధ్వంసం ఒక పిరికి పందా చర్య అని ఆయన అన్నారు. ఇది కేవలం విగ్రహంపై దాడి కాదు, సామాజిక న్యాయం మరియు సమానత్వం పట్ల ఉన్న అంకితభావంపై దాడి అని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం ఈ ఘటనపై తక్షణం స్పందించి, బాధ్యులను గుర్తించి చట్టపరంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని, ప్రజల మనోభావాలను గాయపరిచే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు.అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలు సమర్పించి నివాళులు అర్పించారు. విగ్రహాన్ని తక్షణం పునరుద్ధరించాలని, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో పుల్లల చెరువు మండల వైసీపీ నాయకులు బూచేపల్లి వెంకటేశ్వర్లు, ఆరేవుల యర్రగురవయ్య,లింగంగుంట్ల మరియదాసు,లింగంగుంట్ల నగేశ్,లింగంగుంట్ల పౌలు, ముటుకూరి వెంకటేశ్వర్లు,చిరదల నారాయణ, థియో,గుంటి సుందర్, వెంకటేశ్వర్లు, రామారావు, గొడుగు గురవయ్య, సుండు దానియేలు పాల్గొన్నారు.

# అనధికారిగా మోటర్లు వృధాగా పోతున్న త్రాగునీరు

## పట్టించుకోని గ్రామపంచాయతీ అధికారులు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం అక్టోబర్ 06 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం గ్రామంలో పోలీస్ స్టేషన్ వెనుక భాగమున గల ఇందిరమ్మ మోడల్ కాలనీలో 150 మంది సుమారు కుటుంబాలు జీవనం సాగిస్తూ ఉన్నాయి కేవలం 2003 వ సంవత్సరంలో అప్పటి రాష్ట్ర మంత్రివర్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు చొరవతో నిర్మించిన వాటర్ ట్యాంకు ద్వారా రావచ్చు త్రాగునీరే నేటికీ కాలనీవాసులకు దిక్కయింది దరిమిలా కాలనీలో కొంతమంది ఆర్థిక స్తోమత గల వ్యక్తులు ఇంటింటికి వచ్చి కొళాయి నీరుకి మోటారు అమర్చి నీరుని తోడుకొని ట్యాంకుల ద్వారా నిల్వ చేసుకుంటున్నారు పేద మధ్యతరగతి వారికి రెండు మూడు బిందువుల కంటే ఎక్కువ నీరు రాకపోవడం వల్ల తీవ్ర ఇబ్బంది గురవుతున్నామని ఈ విషయాన్ని ఎంపీడీవో కి గ్రామపంచాయతీ కార్యదర్శి పలుమార్లు విన్నవించుకున్న ఫలితం లేకపోయిందని నేటికైనా అక్రమంగా నిర్మించుకున్న మోటార్లను తొలగించి ప్రతి ఇంటికి త్రాగునీరు వచ్చేలా అధికారులు చొరవ చూపాలని కాలనీవాసులు వాపోయారు

# అన్నా క్యాంటీన్ లో పేదలకు ఉచిత అన్నదానం నిర్వహించిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

## ఈవారం కీర్తిశేషులు ముంద్రు అప్పారావు, మంగయ్యమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారులు ముంద్రు కృష్ణారావు (ఎర్రబాబు, ఉండు జానకి రామారావు ఆర్థిక సాయంతో అన్న క్యాంటీన్ ఏర్పాటు





**కాకినాడ జిల్లా జగ్గంపేట అక్టోబర్ 06 (అఖండ భూమి న్యూస్):** స్థానిక కాకినాడ రోడ్ లోని ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద గత నాలుగు సంవత్సరాలుగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ కు ఈ వారం జగ్గంపేట మండలం మల్లిసాల గ్రామానికి చెందినకీర్తిశేష స్వర్గీయ ముందు అప్పారావు మంగయ్యమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారులు ముంద్రు కృష్ణారావు(ఎర్రబాబు) ముంద్రు జానకి రామారావు ఆర్థిక సహాయంతో పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ముఖ్యఅతిథిగా హాజరై పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ ముంద్రు ఎర్రబాబు, జానకి రామారావు ల ఆర్థిక సాయంతో అన్న క్యాంటీన్ లో పేదలకు అన్నదానం నిర్వహించామని, తొందరలోనే జగ్గంపేటలో ప్రభుత్వఅన్న క్యాంటీన్ ఏర్పాటు అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి ఎంపీపీ తోట రవి, ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ వీరబాబు, రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు కోర్పు సాయి తేజ, తెలుగు యువత అధ్యక్షులు దేవరపల్లి మూర్తి, క్లస్టర్ ఇంచార్జి పైడిపాల సూరిబాబు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, తూము కుమార్, భూపాలపట్నం ప్రసాద్, పాండ్రంగి రాంబాబు, వేములకొండ జోగారావు, రాయి సాయి, దాపర్తి సీతారామయ్య, వెలిశెట్టి శ్రీను, ముందు శ్రీనివాసరావు, సాయిరాం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పాడి రైతుల పట్ల కూటమి ప్రభుత్వ కట్టుబాటు జగన్నాధపురంలో మినీ గోకులం షెడ్లకు శంకుస్థాపన

## ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ ఆధ్వర్యంలో కార్యక్రమం ఘనంగా"

**గోకవరం, అక్టోబర్ 06 (అఖండ భూమి న్యూస్):** తూర్పు గోదావరి జిల్లా, గోకవరం మండలం పాడి రైతుల సంక్షేమం పట్ల కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారి అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టిందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలిపారు. గోకవరం మండలం కామరాజుపేట పంచాయతీ పరిధిలోని జగన్నాధపురం గ్రామంలో పిల్లి సత్యనారాయణ ఇంటి వద్ద మినీ గోకులం షెడ్ల నిర్మాణానికి భూమిపూజ మరియు శంకుస్థాపన కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, ఉమ్మడి తూర్పు%-%పశ్చిమ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్ బాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పాడి రైతుల జీవితాల్లో వెలుగు నింపేలా చర్యలు ప్రారంభించింది. అర్హులైన ప్రతి పాడి రైతుకు మినీ గోకులం షెడ్లు మంజూరు చేయడం జరుగుతోంది. కాకినాడ జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో జగ్గంపేట నియోజకవర్గంకే అత్యధిక కేటాయింపులు సాధించడం మా గర్వకారణం," అని తెలిపారు.

**అలాగే ఆయన అన్నారు**



మునుపటి వైఎస్సార్‌సీపీ పాలనలో పాడి రైతుల పట్ల నిర్లక్ష్యం చూపబడింది. గోకులం షెడ్ల ప్రాజెక్టులు పూర్తిగా విస్మరించబడ్డాయి. ఇప్పుడు కూటమి ప్రభుత్వం వాటికి పునర్జీవం పోసి, పశుసంవర్ధక రంగాన్ని మరల అభివృద్ధి దిశగా నడిపిస్తోంది."

**ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ మాట్లాడుతూ**

పశుపోషకుల అభివృద్ధి కోసం ప్రభుత్వం పలు కొత్త కార్యక్రమాలు ప్రారంభించింది. గ్రామాల్లో పశుపోషణ, కోళ్లు, గొర్రెలు, మేకలు పెంపకానికి మెరుగైన వసతులు కల్పిస్తోంది. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం



(ఎంజీఎంఆర్ఈజీఎస్) ద్వారా చిన్న స్థలాలు కలిగిన రైతులకు మినీ గోకులం షెడ్ల నిర్మాణం జరుగుతోంది. ఈ చర్యతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుంది," అని అన్నారు.

**అతను మరింతగా చెప్పినది**

పశుసంవర్ధకశాఖ అధికారులు ఇటీవల గోకులం ఎంపిక ప్రక్రియను వేగవంతం చేయడంతో, పశుపోషకుల్లో సంతోషం వెల్లివిరుస్తోంది. ఇది రైతుల జీవనోపాధికి తోడ్పడే కార్యక్రమం." ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఉపాధి ఏపీఓ, కూటమి నాయకులు, అధికారులు, ఎన్ఆర్‌జిఎస్ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ భూములపై నాన్ ట్రైబల్స్ ఆధిపత్యం ఆదివాసులపై అధికారుల దౌర్జన్యం!



## ఆదివాసులకు రక్షణ ఎక్కడ? 1/70 చట్టం కేవలం కాగితాలపైనేనా?

**రంపచోడవరంనియోజకవర్గం, అక్టోబర్ 06 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసుల హక్కులు పదే పదే ఉల్లంఘింపబడుతున్నాయని, వేలాది ఎకరాల భూములను నాన్ ట్రైబల్స్ ఆక్రమించినా ప్రభుత్వం, అధికారులు మౌనంగా చూస్తున్నారని ఆదివాసి సంక్షేమ పరిషత్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. సోమవారం నాడు ఆదివాసి సంక్షేమ పరిషత్ (274/16) ఆధ్వర్యంలో బుట్టాయిగూడెం మండలం, కె.ఆర్. పురం లో ఘనంగా సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను మాట్లాడుతూ ౹ ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న చట్టాలన్నీ కేవలం పేరు మాత్రమే మిగిలాయి. వాస్తవానికి ఆదివాసుల జీవనాధారమైన పోడు భూములపైనే అధికారులు దౌర్జన్యానికి దిగుతున్నారు. తాతల ముత్తాతల కాలం నుండి సాగు చేస్తున్న భూములను ఫారెస్ట్ శాఖ, అధికారులు కలిసికట్టుగా లాక్కుంటున్నారు. అదే సమయంలో మైదాన ప్రాంతాల నుండి వచ్చిన వేలాది నాన్ ట్రైబల్స్ ఆదివాసి భూములను ఆక్రమించి స్థిర నివాసాలు కట్టుకుంటున్నా, వారిపై మాత్రం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు," అని ఆయన మండిపడ్డారు. కుంజ శ్రీను మరోమారు ప్రశ్నించారు ఏజెన్సీ చట్టాలు ఆదివాసుల కోసమా? లేక నాన్ ట్రైబల్స్ రక్షణ కోసమా? ప్రభుత్వం ఈ ప్రశ్నకు సమాధానం చెప్పాలి!" పశ్చిమ ఏజెన్సీలో ఆదివాసులపై తప్పుడు కేసులు నమోదు చేయడం, పోడు భూములపై ఆధారపడి జీవిస్తున్న నిరుపేద ఆదివాసులను అరెస్టులు చేయడం వంటి చర్యలు జరుగుతున్నాయని ఆయన తీవ్రంగా విమర్శించారు. ప్రస్తుతం కె.ఆర్. పురం ఐటిడిఏ పరిధిలో పర్యటిస్తున్న గౌరవ జాతి షెడ్యూల్ తెగల కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ తక్షణమే స్పందించి ఈ అన్యాయాలపై చర్యలు తీసుకోవాలని కుంజ శ్రీను డిమాండ్ చేశారు. ఆదివాసి చట్టాలు పటిష్టంగా అమలు అయ్యేలా ప్రభుత్వం కృషి చేయాలని, నాన్ ట్రైబల్స్ ఆక్రమించిన భూములను ఖాళీ చేయించి, నిజమైన ఆదివాసులకు ఆ భూములపై హక్కులు కల్పించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులు కోపల లచ్చిరెడ్డి, దుర్గారెడ్డి, వేట్ల పెంటమ్మ, దుర్గమ్మ, వేట్ల ఎర్రం రెడ్డి, కోపల నాగమణి, వీర కుమారి, మాధురి, సీతమ్మ, పొట్ట కామేష్, ప్రసాద్ ఏడుకొండలు, అబ్బాయి దొర తదితరులు పాల్గొన్నారు.

# 'సీతపల్లి వాగుపై బ్రిడ్జి నిర్మించాలంటూ ఐటీడీఏ పీవోకి ఆదివాసీ నేతల వినతి!

## వెలగపల్లి గుంపెన్నపల్లి గ్రామాల మధ్య వాగు దాటడమే ప్రాణపణం 10 వేలమంది ప్రజలకు కష్టాలు తీరాలంటూ విజ్ఞప్తి

**రంపచోడవరం, అక్టోబర్ 06 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం ఐటీడీఏ పరిధిలోని దేవీపట్నం మండలం లోని వెలగపల్లి, గుంపెన్నపల్లి గ్రామాల మధ్య ఉన్న సీతపల్లి పెద్దవాగుపై బ్రిడ్జి నిర్మించాలంటూ ఆదివాసీ నాయకులు ఐటీడీఏ పీవో బి. స్మరన్ రాజ్ కు వినతి పత్రం సమర్పించారు. లక్ష్మీపురం గ్రామస్థులు మరియు ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ తెలిపారు ?? సుదీర్ఘకాలంగా ఈ వాగుపై బ్రిడ్జి లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా వర్షాకాలంలో గ్రామాలు పూర్తిగా మిగిలిన ప్రాంతాల నుండి వేరుపడుతున్నాయని అన్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కోసు లచ్చన్న దొర (అచ్చిబాబు) మాట్లాడుతూ ౹ "వెలగపల్లి, గుంపెన్నపల్లి గ్రామాల మధ్య సీతపల్లి వాగుపై బ్రిడ్జి లేక దేవీపట్నం మండలానికి వెళ్ళేందుకు ప్రజలు 78 కిలోమీటర్లు చుట్టవలసి వస్తోంది. డివిన్ పాలెం, పాము గండి, వి.రామన్నపాలెం, చొప్పకొండ, తున్నూరు వంటి పంచాయతీలకు చెందిన దాదాపు 10 వేలమంది ప్రజలు



ప్రతిరోజూ ఇబ్బందులు పడుతున్నారు" అని వివరించారు. అతను ఇంకా చెప్పినది "పోలవరం ప్రాజెక్టు నిర్మాణం తరువాత ఈ వాగు మరింత లోతుగా మారి, గర్భిణీ స్త్రీలు, వృద్ధులు, చిన్నపిల్లలు వాగు దాటేటప్పుడు ప్రాణాలను పణంగా పెట్టి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. గతంలో ఈ వాగు దాటే సమయంలో పలువురు ప్రాణాలు కోల్పోయారు. అందుకే ఈ ప్రాంత ప్రజల భద్రత దృష్ట్యా ప్రభుత్వం వెంటనే స్పందించి బ్రిడ్జి నిర్మించాలని" అన్నారు. వెలగపల్లి%-%గుంపెన్నపల్లి మధ్య బ్రిడ్జి నిర్మిస్తే దేవీపట్నం మండల కేంద్రం కేవలం 25 కిలోమీటర్ల దూరంలో అందుబాటులోకి వస్తుందని తెలిపారు. "78 ఏళ్లు స్వాతంత్ర్యం వచ్చినా మా లక్ష్మీపురం, గుంపెన్నపల్లి ప్రజలకు వైద్యసేవలు అందడం కష్టమే. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ రాదుబీ రోగులను డోలిమోతలపై



వాగు దాటించాల్సి వస్తోంది. అధికారులు, ప్రజా ప్రతినిధులు సైతం గ్రామాలకెళ్లాలంటే ఈ వాగు దాటాల్సిందే" అని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే లక్ష్మీపురం నుండి కన్నారం గ్రామాల మధ్య ఐదు కిలోమీటర్ల రోడ్డుకు ఫారెస్ట్ విభాగం నుంచి క్లియరెన్స్ ఇవ్వాలని, వెంటనే బీటీ రోడ్డు వేయడానికి అనుమతులు మంజూరు చేయాలని కూడా గ్రామస్థులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోండ్ల చిన్న కొండారెడ్డి, అలాగే లక్ష్మీపురం, గుంపెన్నపల్లి, వెలగపల్లి, పాము గండి గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# గిరిజన విద్యార్థులు మృత్య ఘోష ప్రభుత్వానికి పట్టదా!

## వైసిపి రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎంపీ" గొడ్డేటి మాధవి"

**కొయ్యూరు అల్లూరి జిల్లా అక్టోబర్ 06 (అఖండ భూమి న్యూస్):** గిరిజన విద్యార్థులు మృత్యువాత పడుతున్న ప్రభుత్వానికి పాలకులకు చీమకుట్టినట్లయినా లేదని వైసిపి పార్టీ రాష్ట్ర కార్యదర్శి అరకు మాజీ ఎంపీ జి మాధవి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. కురుపాం గురుకుల పాఠశాలలో ఆరు రోజులు వ్యాధిలో ఇద్దరి బాలికలు జ్వరంతో మరణించడం అలాగే మరో 85 మంది విద్యార్థులు తీవ్ర అనారోగ్యానికి గురికావడం జరిగిందని వీరిలో 31 మంది విశాఖపట్నం కింగ్ జార్జ్ హాస్పటల్లో ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్నారని తెలియజేశారు. గత సంవత్సరం జూలై నుండి ఇప్పటివరకు 11 మంది గిరిజన విద్యార్థులు మృత్యువాత పడ్డారని తెలిపారు. వీటన్నిటికీ మూల కారణం ప్రాథమిక సదుపాయాలు పట్టణమయ్యాయి అని అదే గత ప్రభుత్వంలో



విద్యార్థులకు శుద్ధి చేసిన త్రాగునీటిని అందించడానికి ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ లో ఇప్పుడు పనికిరాని దుస్థితిలో దర్శనమిస్తున్నాయని విమర్శించారు వీటి ఫలితంగా విద్యార్థులు వర్షపు నీటితో కలిసిన కలుషితమైన బోరు నీటిని తాగాల్సి వస్తుందని వాపోయారు పాఠశాలలో పారిశుద్ధ్యం పోషకాహారం వైద్య సిబ్బంది లేకపోవడం వల్లే విద్యార్థుల జీవితాలు ప్రమాద స్థాయిలో పడ్డాయని తెలిపారు. దీంతో విద్యార్థులు తల్లిదండ్రులు శోకసంద్రంలో మునిగి తీవ్ర భావోద్వేగంతో అధికారులను అడ్డగించి సమాధానం అడిగిన ప్రభుత్వ మౌనం వహిస్తుందని అన్నారు కలిగించే విషయం ఐటిడిఏ పాఠశాలలో 90% పైగా సురక్షితమైన త్రాగునీరు అందుబాటులో లేదని తెలిపారు వైఎస్ఆర్సిపి ప్రభుత్వం నాడు నేడు పథకం ద్వారా భారీ వేయాలతో ఏర్పాటు చేసిన ఆర్ఓ ప్లాంట్లు ఇప్పుడు నిర్లక్ష్యం చెంది పనిచేయని స్థితిలో ఉండడంతో విద్యార్థులు నివారించదగిన వ్యాధులకు బలవుతున్నారని గుర్తు చేస్తారు.గిరిజన విద్యార్థులు ప్రాణాలంటే కూటమి ప్రభుత్వానికి చులకనగా ఉందని అన్నారు. గిరిజన విద్యార్థులు పిట్టల రాలిపోతున్న గిరిజన సంక్షేమ శాఖ మంత్రి కానీ రాష్ట్ర ముఖ్యమంత్రి కానీ ఈ సమస్యపై స్పందించకపోవడం దారుణమని విమర్శించారు ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి గిరిజన విద్యార్థులు ప్రాణాలు పోకుండా తగిన చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు



# సుభాషిత్ భారత్ సక్షం భారత్" నినాదంతో దూసరపాములో ఘనంగా పోషణ్ మహా 2.0 కార్యక్రమం!



**రంపచోడవరం నియోజకవర్గం, అక్టోబర్ 06 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం దూసరపాము గ్రామంలో, సర్పంచ్ చీడి శివ ఆధ్వర్యంలో సోమవారం ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ మాసం%-%2025 (సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు) లో భాగంగా "సుభాషిత్ భారత్ %-% సక్షం భారత్" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఐసిడిఎస్ సిడిపిఓ సుజాత ఆదేశాల మేరకు అంగన్వాడీ సిబ్బంది సమన్వయంతో జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ చీడి శివ మాట్లాడుతూ ౹ "కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నపిల్లల పోషకాహారాన్ని మెరుగుపర్చేందుకు విస్తృత కార్యక్రమాలు చేపడుతున్నాయి. డిజిటలీకరణ ద్వారా సమగ్ర పోషణ వైపు బలమైన అడుగులు వేస్తున్నాయి. కుటుంబంలో పురుషులూ సైతం పోషణ, సంరక్షణలో భాగస్వాములుగా మారాలి" అని తెలిపారు. అనంతరం గర్భిణీ స్త్రీలు, బాలింతలకు స్వీట్ బాక్సులు, పండ్లు పంపిణీ చేసి సర్పంచ్ చీడి శివ వారిని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం కృష్ణకుమారి, హెల్త్ అసిస్టెంట్ అధికారి సత్యనారాయణ, మహిళా పోలీస్ నాగ సుబ్బలక్ష్మి, అంగన్వాడీ టీచర్లు లక్ష్మీ ప్రసన్న, గడ్డమ్మ, జి.లక్ష్మి, బి.నూకాలమ్మ, అరుణ కుమారి, ఆయా బి.నాగమణి, గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

అఖండ భూమి

మంగళవారం 07-10-2025

# డాక్టర్ చల్లా ఇంట అంగరంగ వైభవంగా జరిగిన ఓణీల వేడుక





**ఆలమూరు, అక్టోబర్ 6(అఖంధ భూమి న్యూస్):** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు ఇంట తమ ముద్దుల మనవరాళ్ళు హాశ్వికలక్ష్మి,మాన్వి కశ్రీ ల సాంప్రదాయ ఓణీల కార్యక్రమం స్థానిక కొత్తూరు సెంటర్ ఎస్ జె ఆర్ ఫంక్షన్ హాల్ నందు ఆదివారం అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బంధు మిత్రులు,ఆత్మీయులు,రాజకీయ నాయకులు ప్రముఖ పారిశ్రామిక వేత్తలు, గ్రామస్థులు సహ పిలవబడిన వారు అనేక (వేల) మంది హాజరై సంబరాన్ని మరింత ఉత్సాహంగా మార్చారు.కార్యక్రమంలో పాల్గొన్న ప్రతీ ఒక్కరూ హాశ్వికలక్ష్మి,మాన్వి కశ్రీ ల తల్లి తండ్రులకు,కుటుంబ సభ్యులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. బంధు మిత్రులు పరస్పరం కలిసి కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సఖ్యతను మెరుగు పరచడం ద్వారా ఆనందం పంచుకున్నారు. ప్రాంతీయ రాజకీయ నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొని బంధుశ్రేణుల మధుర సంబంధాలు మరింత బలంగా నిలుపుకోవాల్సిన ప్రాముఖ్యత చెప్పి,ఇరివురి చిన్నారులను ఆశీర్వదించారు. ముఖ్యంగా ఈ ఓణీల ఉత్సవం కుటుంబ సఖ్యతకు, ప్రేమకు ఓ అద్భుత ఉదాహరణగా నిలిచింది.స్థానిక జొన్నాడ సందీప్ రెడ్డి ఆధ్వర్యంలో(జీకే ఈవెంట్స్) వారు ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, స్వాగత పలకరింపులు, చక్కని ప్రేమ విందు అనేకులను ఆకర్శించాయి. ఈ సందర్భంగా డాక్టర్ చల్లా తమ ఆహ్వానం మేరకు తన కుటుంబాన్ని ప్రేమించి కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన కుటుంబ సభ్యులకు, పారిశ్రామిక వేత్తలకు, ఆత్మీయులకు, శ్రేయోభిలాషులకు, రాజకీయ నాయకులకు, ప్రతి ఒక్కరికి పేరు పేరున హృదయపూర్వకంగా కుటుంబ సభ్యులు తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ప్రత్యేక సందర్భం బంధుత్వ ఐక్యతను చాటిచెప్పె మధురమైన జ్ఞాపకంగా అందరి మనస్సుల్లో నిలిచింది.

# "కాలాపాని" జైలును తలపిస్తున్న నారాయణ, శ్రీ చైతన్య విద్యా సంస్థలు ..

**జైళ్ళలో ఖైదీల కు అమలవుతున్న హక్కులు సైతం విద్యార్థులకు అమలుకావటం లేదు .**

**సరైన అక్షర జ్ఞానం లేని సినిమా హీరోలుతో ర్యాంకుల కోసం ప్రచార ప్రకటనలా !**

**రాజమహేంద్రవరం అక్టోబర్ 06 (అఖండ భూమి న్యూస్):** కొన్ని కార్పొరేట్ మీడియా సంస్థల వ్యాపారం విద్యా మాఫియాకు వరం గా మారింది . అర్హత లేని విద్యా సంస్థలను రద్దు చేసే దమ్ము ధైర్యం ఆంధ్రప్రదేశ్ – తెలంగాణా ప్రభుత్వాలకు వుందా ! మేడా శ్రీనివాస్ , ఘాటు విమర్శ, రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ ఇంటర్మీడియట్ బోర్డులు పిల్లల పాలిట నరక కూపాలుగా వున్నాయని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (అర్పిసి) ప్రధాన కార్యాలయంలో జరిగిన పార్టి వారాంతపు సమావేశంలో అర్పిసి వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ తీవ్ర ఆరోపణ చేసారు .. విద్య ముసుగులో శ్రీ చైతన్య, నారాయణ మరి కొన్ని ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు పిల్లలను వేదిస్తు , హింసిస్తు చదివిస్తున్నారు . ఈ విద్యా సంస్థల ప్రాగణాలు ఆ నాడు స్వాతంత్ర్య సమర యోధులను , బ్రిటిష్ వ్యతిరేకులను , దేశ భక్తులను అండమాన్ దివుల్లో ప్రత్యేకంగా నిర్మించిన " కాలాపాని" జైల్లో నిర్భందించి హింసిస్తు వేధింపులకు గురి చేసిన ఆ నాటి చరిత్రను విద్య అనే సాకుతో నేడు విద్యార్థులు ప్రత్యేక్షంగా అనుభవిస్తున్నారు . బలవంతపు విద్యతో విద్యార్థులను మానసిక రోగులుగా మారుస్తున్న శ్రీ చైతన్య – నారాయణ విద్యా సంస్థల క్రూర చర్యలుపై ఆంధ్రప్రదేశ్ , తెలంగాణా ప్రభుత్వాలు కన్నెర్ర చేయటం మాని వారికి ప్రత్యేక మర్యాదలు కల్పిస్తు ప్రభుత్వాలనే శాసించే స్థాయి కల్పిస్తున్నారు . విద్యార్థుల మేధస్సు ను వారి చురుకు తనాన్ని కొన్ని కార్పొరేట్ , ప్రైవేట్ శక్తుల కుట్రలతో వ్యూహాత్మకంగా నిర్వీర్యం చేస్తు కొన్ని వర్గాల బిడ్డల భవిష్యత్ కు మోకాలు అడ్డు పెడుతున్నారు . శ్రీ చైతన్య , నారాయణ మరి కొన్ని విద్యా సంస్థల్లో చదువుతున్న విద్యార్థులు ఒకే రకమైన విద్యా అనువాదానికి బానిసలుగా మార్చుతు తల్లిదండ్రుల నుండి లక్షలకు లక్షలు దోచుకుంటున్నారని ఆయన తీవ్రంగా మండి పడ్డారు . జైళ్ళలో ఖైదీ లకు అమలవుతున్న హక్కులు నారాయణ, శ్రీ చైతన్య , మరి కొన్ని విద్యా సంస్థల్లో మచ్చుకు కూడా అమలు కావటం లేదు . లక్షలకు లక్షలు ఫీజు కట్టి మరి నిర్భంద విద్యకు బానిసలుగా మారుతున్నారు . దూర ప్రాంతంలో వుండే తల్లిదండ్రులు బిడ్డలు సంతోషంగా వున్నారు . మంచి చదువులు పొందుతున్నారు అనే ఆశలతో వుంటు సొంత ఆస్తులను అమ్ముకుని విద్యా సంస్థలకు ఫీజులు చెల్లిస్తున్నారు . విద్యార్థుల కష్టాలు తల్లిదండ్రులకు తెలిస్తే ఎక్కడ బాధపడతారో నని అనుభవిస్తున్న ఘోరాలు , నేరాలు తెలియకుండా విద్యార్థులు వారిలో వారే కుమిలిపోతున్నారు . కొంతమంది ఒత్తిడి తట్టుకోలేక బలవంతంగా ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. విద్యార్థుల సమస్యలు , వారి కష్టాలు పట్టించుకునే ప్రభుత్వ యంత్రాంగం అంత శ్రీ చైతన్య , నారాయణ విద్యాసంస్థలకు బాంచన్ అంటు సొంత ప్రయోజనాలు పొందుతున్నారు . ప్రతి విద్యార్ధి ఆత్మహత్య కు ప్రైవేట్, కార్పొరేట్ , శ్రీ చైతన్య , నారాయణ విద్యా సంస్థల యాజమాన్యమే కారణం అని ఆయన సూటిగా తెలిపారు. సరైన అక్షర జ్ఞానం లేని కొంతమంది సినిమా హీరోలు, హీరోయిన్స్ తో నారాయణ , శ్రీ చైతన్య విద్యా సంస్థలు ఖరీదైన బారి ప్రకటనలు చేయిస్తు విద్యార్థులను, వారి తల్లిదండ్రులను పచ్చిగా మోసం చేస్తున్నారు . శ్రీ చైతన్య , నారాయణ విద్యా సంస్థల యాజమాన్యా లతో పాటుగా ఆ కొంతమంది సినిమా హీరోలు , హీరోయిన్ల సైతం విద్యార్థుల ఆత్మహత్యలకు బాద్యులేనన్నారు . అర్హత లేని విద్యా సంస్థల నుండి లక్షల్లో ఖరీదైన ప్రకటనలు అచ్చు వేస్తు విద్యార్థులను, తల్లిదండ్రులను మోసం చేయటానికి కొన్ని కార్పొరేట్ మీడియా శక్తులు మహా పాపాన్ని భుజాన్న వేసుకుని విద్యా ప్రాగణాల కలుషితానికి కారకులవుతున్నారు . అనేక కార్పొరేట్ విద్యా సంస్థల్లో హాస్టల్ వసతులు అఘమ్యఘోచరంగా వుంటున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా హాస్టల్ నిర్వాహణ జరుపుతున్నా , కనీస పారిశుధ్య చర్యలు చేపట్టక పోయినా , బాత్రూమ్స్ గబ్బుకంపు కొడుతున్నా , బెడ్ షీట్స్ మురుగు కంపు కొడుతున్నా యాజమాన్యం అస్సలు పట్టించుకోక పోగా ముక్కుపిండి మరి ఫీజులు వసూలు చేస్తున్నారు . ప్రశ్నించే విద్యార్థులను వేదిస్తు హింసిస్తున్నారు. ఇన్ని అన్యాయాలు అక్రమాలకు నిత్యం విద్యార్థులు బలవుతున్నా మన కార్పొరేట్ మీడియా కళ్ళకు ఇవి కపపడవు , విద్యార్థుల అర్దనాదాలు వినపడవు అన్నట్టు కళ్ళు లేని కబోదుల వలే చోద్యం చూడటం కార్పొరేట్ మీడియా ప్రత్యేకత . విద్య ముసుగులో నిర్భందాన్ని అతిగా ప్రోత్సహిస్తు విద్యార్థులను మర మనుషులుగా మారుస్తున్నారు . శ్రీ చైతన్య , నారాయణ కొన్ని కార్పొరేట్ విద్యా సంస్థల్లో చదువుచున్న విద్యార్ధులు ఏదో ఒక సబ్జెక్ట్ లో మాత్రమే బట్టి పట్టిస్తున్నారు . మిగిలిన సబ్జెక్ట్ లలో ప్రపంచ విద్యార్ధి లోకంతో పోటి పడలేక పోతున్నారు . విదేశీ కార్పొరేట్ సంస్థల కుట్రలతో మన విద్యార్థుల మేధస్సును ఉన్నత స్థానాలకు ఒక విషపూరిత కుట్రతో ఉన్నత స్థానాలకు చేరనీయటం లేదు . ఒకవేళ అగ్ర స్థానాలకు చేరే మేధస్సు వున్నా కార్పొరేట్స్ వద్ద బానిసలుగా బ్రతకటమే నన్నట్టు మన పాలకుల పనితీరుతో మన యువత జీవితాలను నిర్వీర్యం చేస్తున్నారని ఆయన తీవ్ర మనస్థాపం చెందారు. శ్రీ చిత్తశుద్ధితో రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు శ్రీ చైతన్య , నారాయణ విద్యా సంస్థల పనితీరుపై ప్రత్యేక పర్యవేక్షణ జరిపితే యాజమాన్యం జైళ్లకు వెళ్ళక తప్పదు . ఇంటర్మీడియట్ బోర్డు ప్రభుత్వ పరమైన సంస్తో లేక శ్రీ చైతన్య , నారాయణ విద్యా సంస్థలకు కట్టు బానిసలో అర్ధం కాని పరిస్థితులు రెండు తెలుగు రాష్ట్రాల్లో నెలకొన్నాయి . ప్రైవేట్ –



కార్పొరేట్ , నారాయణ, శ్రీ చైతన్య విద్యా సంస్థల యాజమాన్యం నుండి ప్రభుత్వంలో ప్రజా ప్రతినిధులు గాను , ప్రభుత్వ అధినేతలు గాను ఉండకూడదనే కఠినమైన చట్టాలను చట్ట సభల్లో బిల్లును ప్రవేశ పెట్టి చట్టం చేయాలి. విద్యా సంస్థల దొంగలే చట్ట సభల్లోను కీలక స్థానాల్లో ఉండటం కారణంగా రెండు తెలుగు రాష్ట్రాల్లోను విద్యార్థుల భవిష్యత్ కు తీరని అన్యాయం జరుగుతుంది . విద్యా నేరాలు , ఘోరాలు బాహటంగా కనపడుతున్నా తల్లిదండ్రులు ప్రశ్నించ లేక పోతున్నారు. యాజమాన్యం బిడ్డలను వేదిస్తారేమోనని నిత్యం భయాందోళనతో బిక్కు బిక్కు మంటు విద్యా సంస్థల నేరాలకు ఎదురు నిలవలేక పోతున్నారు . కొన్ని కార్పొరేట్ మీడియా సంస్థలలో వచ్చే ఖరీదైన ప్రచార ప్రకటన లకు మోసపోతున్నారు. శ్రీ చైతన్య, నారాయణ విద్యా సంస్థలు ప్రకటించుకుంటున్న ర్యాంకుల పర్వం అంత వట్టి బూటకం ,మాయ,మోసం అని గమనించనలేని తల్లిదండ్రులు బిడ్డల భవిష్యత్ కోసం ఆస్తులు అమ్ముకుని శ్రీ చైతన్య , నారాయణ ఇతర కొన్ని కార్పొరేట్, ప్రైవేట్ కాలేజీ లకు , స్కూళ్లకు లక్షలకు లక్షలు దారబోస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో జరుగుతుతున్న శ్రీ చైతన్య, నారాయణ కొన్ని విద్యా సంస్థల దోపిడిని అరికట్టక పోతే యువత వెలకట్టలేని బంగారు భవిష్యత్ ను కోల్పోతుందని మేడా శ్రీనివాస్ తీవ్ర ఆందోళన చెందారు .

**సభకు అర్పిసి సీనియర్ సెక్యులర్ సిమ్మా దుర్గారావు అధ్యక్షత వహించారు ..**

ఈ సమావేశంలో అర్పిసి సెక్యులర్స్ సర్వశ్రీ డి వి రమణమూర్తి , దుద్దే సురేష్ , వర్ధనపు శరత్ కుమార్ , గుడ్ల సాయి దుర్గా ప్రసాద్ , బసా సోనియా , కాకర ప్రసాద్ , కారుమూరి యుగంధర్ , వల్లి శ్రీనివాసరావు , యర్రా బాల మురళి కృష్ణ , సుంకర వెంకట భాష్కర రంగారావు ,అనసూరి దేవి చరణ్ , మండవల్లి శంకర్ , మాసా అప్పాయమ్మ , నాగూరి అన్నపూర్ణ , నాగూరు బాబీ , మాసా కమల, మాసా ప్రవీణ్ , పసుపులేటి సుశీల, పసుపులేటి వీర్రాజు , చల్లా దుర్గారావు , మాసా రాహుల్, మాసా కుశలయ్య , చల్లా అఖిల్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొనియున్నారు ..

# నాటు సారా తయారీ, రవాణా, అమ్మకాలపై ఫిర్యాదు కోసం కాల్ సెంటర్ - 14405

**జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి**

**రాజమహేంద్రవరం, అక్టోబర్ 06 (అఖండ భూమి న్యూస్):** తూర్పు గోదావరి జిల్లా పరిసర ప్రాంతాల్లో ఎవరైనా నాటు సారా తయారు చేసినా, రవాణా చేసినా, అమ్మకాలు జరిపినా వెంటనే కాల్ సెంటర్ 14405 నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎక్సైజ్ శాఖ అధికారులు, జిల్లా అధికారులు పాల్గొన్న సమీక్ష సమావేశంలో ఆమె – ఫిర్యాదు చేసిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని, అందువల్ల ప్రజలు ధైర్యంగా ముందుకు రావాలని విజ్ఞప్తి చేసారు. నాటు సారా నిర్మూలన %-% ప్రజారోగ్యం కోసం ప్రభుత్వ మిషన్ పని చేస్తోందని జిల్లా కలెక్టర్ పేర్కొంటూ, నాటు సారా సేవించడం వల్ల వ్యక్తి ఆరోగ్యానికి తీవ్ర నష్టం కలుగుతుందని, ముఖ్యంగా శరీరంలోని ప్రధాన అవయవాలపై ప్రతికూల ప్రభావం చూపుతుందని వివరించారు. నాటు సారాను నిర్మూలించేందుకు ప్రభుత్వం "నవోదయం 2.0" అనే కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టిందని, దీని లక్ష్యం ప్రజారోగ్య





పరిరక్షణతో పాటు ఆర్థిక, సామాజిక శ్రేయస్సు ను కాపాడడమేనని ఆమె తెలిపారు. జిల్లాలో 19 మండల స్థాయి కమిటీలను , 240 గ్రామస్థాయి కమిటీలను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. నాటు సారా తయారీ, నిల్వ, రవాణా లేదా విక్రయాలపై ఎవరైనా సమాచారం అందించిన యెడల 14405 నంబరుకు కాల్ చేయవచ్చని, ఆ ఫిర్యాదుల ఆధారంగా ఎక్సైజ్ శాఖ ద్వారా తక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నవోదయం 2.0 కార్యక్రమం కింద జిల్లాలో ఇప్పటివరకు 313 అవగాహన సమావేశాలు నిర్వహించినట్లు, 63 దత్తత అధికారులు నియమించినట్లు జిల్లా ఎక్సైజ్ అధికారి సిహెచ్ లావణ్య తెలిపారు. మండల, గ్రామ స్థాయి కమిటీలు ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, నాటు సారా నిర్మూలన దిశగా కృషి చేస్తున్నాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ వై. మేఘ స్వరూప్, అదనపు ఎస్పీ ఏవీ సుబ్బరాజు, జిల్లా ఎక్సైజ్ అధికారి సిహెచ్ లావణ్య, ఆర్డీవోలు కృష్ణ నాయక్, రాణి సుస్మిత, డీఆర్డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్. వి. వి. ఎస్. మూర్తి, డిఎస్‌వో వి. పార్వతి, డిఎంహెచ్‌వో కె. వెంకటేశ్వరరావు, డి ఐ పీఆర్వో కే లక్ష్మీ నారాయణ, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ బి. శశాంక, ట్రైబల్ ఆఫీసర్ కే ఎన్ జ్యోతి, ఎక్సైజ్ అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపని పి. జి.ఆర్.ఎస్.

**–ప్రజాస్వామ్య పరిరక్షణ జిల్లా అధ్యక్షులు కె.వి.రమణ.**

**అనకాపల్లి జిల్లా,దేవరాపల్లి, అక్టోబర్06,అఖండ భూమి న్యూస్:** పి.జీ. అర్, ఎస్. దరఖాస్తులకు సరి అయినటువంటి పరిష్కారం చూపకుండానే ఆ దరఖాస్తులను ముగిస్తున్నారని, దీనివల్ల ప్రజలకు ఉపయోగమేమిటని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు కె.వి రమణ అన్నారు. ఈరోజు ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక సభ్యులతో బ్రిడ్జిని పరిశీలించి వచ్చిన కేవీ రమణ విలేకరులతో మాట్లాడుతూ, ప్రజాప్రయోజనాలు దృశ్య సెప్టెంబర్09న,పీ.జీ.ఆర్.ఎస్.లో ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో గంగవంశం సంతోష్ పేరున కృష్ణా రాయుడుపేట కాలుపై ఉన్న బ్రిడ్జి డామేజ్ అయ్యి, ఆర్టీసీ బస్సులు అక్కడే ఆగిపోతున్నందున, దేవరాపల్లి నుండి వైజాగ్ వయా కొత్తవలస మీదుగా వెళ్లే ప్రయాణికులు,రోజువారి పనులు పై విశాఖపట్టణం వెళ్లేవారు,బస్సులు కాలువ వద్ద ఆగుట వలన అక్కడి నుండి ఆనందపురం, వయా కొత్తవలస మీదుగా వైజాగ్ వెళ్లేవారు,ఆనందపురం నుండి బ్రిడ్జి వరకు రాను, ఫోన్ ఆటో ఖర్చులు ఒక్కొక్కరికి 60 రూపాయలు అవుతున్నాయని ఈ ఖర్చులు విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు పెను భారంగా ఉన్నాయని,దీని వలన విద్యార్థులు,రోజువారి ప్రయాణికులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఈ బ్రిడ్జి మీదుగా ఆర్టీసీ బస్సులు రాకపోకలు ఆగి సుమారు మూడు నెలలు గడుస్తున్న ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందని, ఈ విషయాన్ని పి. జి .ఆర్ .ఎస్ ఫిర్యాదు చేయగా,దీనికి సమాధానం గా ఏ కోటపాడు ఆర్ అండ్ బి ఏ ఈ వారు ఇది గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ కి సంబంధించినదని దీనికి టెండర్ కూడా పిలిచారని టెండర్ ఐడి నెంబర్.849046. టెండర్ నెంబర్ 18/25-26/%ాజు (ఔాెవీ)జు.జు-××(ఔాెవీ)ఐదీ ఢ%.01/10/25 ఎస్టిమేషన్ వాల్యూ91లక్షలు వేసామని, కాంట్రాక్టు లెవరూ రాలేదని తెలిపి ఉన్నారని కె.వి.రమణ అన్నారు. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోతే ఎవరు టెండర్లు వేస్తారని, బిల్లులు కాక కాంట్రాక్టర్లు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు ఉన్నాయని, అందువలన ప్రభుత్వమే ఈ బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టి, ప్రజలు ఇబ్బందిని తొలగించాలని,లేనిచో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కాలు వద్ద దీక్షలు


GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION

SUPERINTENDING ENGINEER(WSM)



చేస్తామని కె.వి.రమణ అన్నారు ఈ కార్యక్రమంలో వరదపరెడ్డి లలితా నాయుడు గారు,కోరుపోలు శ్రీను, గంగవంశం సంతోషం, చక్కాకుల రమణ, కొంతమంది ప్రయాణికులు పాల్గొన్నారు.



# ఎన్నికల నిర్వహణలో ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకం....

**జిల్లా పంచాయతీ అధికారి, డిప్యూటీ సీఈవో విష్ణువర్ధన్ రెడ్డి....**

**ఆలేరు అక్టోబర్ 6. (అఖండభూమి న్యూస్):** ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ప్రిసైడింగ్ అధికారుల పాత్ర అత్యంత కీలకమని జిల్లా పంచాయతీ అధికారి, డిప్యూటీ సీఈవో విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో జరిగిన ఎంపీటీసీ, జడ్పిటిసి ప్రిసైడింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పోలింగ్ రోజు పిఓ, ఏపీ వాళ్ళు చేపట్టాల్సిన విధులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. శిక్షణలో ప్రతి అంశాన్ని పూర్తిగా తెలుసుకోవాలని చెప్పారు. పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు ఇచ్చే ఫారాలు, నివేదికలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో ప్రతి విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని అధికారులకు సూచించారు. ఎన్నికల సామాగ్రి సరఫరా రోజు జాగ్రత్తగా సరి చూసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఆంజనేయులు, జడ్పీటీసీ ఆర్వో, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకట రమణారెడ్డి, మండల అభివృద్ధి అధికారి సత్యాంజనేయ ప్రసాద్, ఎన్నికల శిక్షణ అధికారులు దూడల వెంకటేష్, ఎం తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ ఆర్వోలు కరుణాకర్ రెడ్డి, విజయ్, శ్రీనివాస్, మండలంలోని ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు....

# తెలుగు బాప్టిస్ట్ చర్చ్ నూతన కమిటీ ఏర్పాటు..



**యర్రగొండపాలెం అక్టోబర్ 06 (అఖండ భూమి న్యూస్):** వై.పాలెం పట్టణంలోని ఇజ్రాయిల్ పేట తెలుగు బాప్టిస్ట్ చర్చి నూతన కమిటీ ఏర్పాటు ను శుక్రవారం నిర్వహించారు. నూతన అధ్యక్షుని గా చేదూరి.సురేష్ సెక్రెటరీ సన్నేపోగు.పిలిప్ ట్రెజరీ కొర్రపోలు.పెద్ద గురవయ్య సంఘ పెద్దల ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు, ముందుగా సంఘ పెద్దలు,సన్నేపోగు, సుందరాజు,చేదూరి, కన్న,పరిమి,చిన్న యేసయ్య,కొర్రపోలు, జయరావు కొర్రపోలు, ఇశ్రాయేలు,చిరదలు, కోటయ్య,రికార్డింగ్ సెక్రెటరీ :మాకం, విల్సన్, ఎన్నుకోవడం జరిగింది.

# చంద్రబాబుకు ఇచ్చిన మాటకు కట్టుబడి రవికుమార్ పార్టీ గెలుపునకు శ్రమించారు : ప్రత్తిపాటి

**రాష్ట్ర సైన్స్ అండ్ టెక్నాలజీ అకాడమీ ఛైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన మందలపు రవికుమార్ ప్రమాణస్వీకారోత్సవంలో పాల్గొన్న మాజీమంత్రి ప్రత్తిపాటి.**





**చిలకలూరిపేట అక్టోబర్ 06 (అఖండ భూమి న్యూస్):** నిబద్ధత, నిజాయితీలతో కూడిన ఒక పట్టుదలతో మందలపు రవి తెలుగుదేశం గెలుపులో చురుకైన పాత్ర పోషించారని, అమెరికా నుంచి వచ్చిమరీ పార్టీకోసం పనిచేయడం ఆయన పనితీరుకు నిదర్శనమని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ సైన్స్ అండ్ టెక్నాలజీ అకాడమీ ఛైర్మన్ గా బాధ్యతలు స్వీకరణలో భాగంగా మందలపు రవికుమార్ సోమవారం ప్రమాణస్వీకారం చేశారు. విజయవాడ భవానీపురంలోని హరిత బెర్మ్ పార్క్ లో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రత్తిపాటి, రవికుమార్ ను సన్మానించి, ఆయనకు అభినందనలు తెలియచేశారు. ప్రమాణ స్వీకారంలో ప్రత్తిపాటి తో పాటు కేంద్ర సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, మంత్రి కొలుసు పార్థసారథి, ఎమ్మెల్యేలు, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు పాల్గొన్నారు.

**రవికుమార్ భవిష్యత్ లో ఉన్నతపదవులు చేపట్టాలి**

చంద్రబాబుకు ఇచ్చిన మాటకు కట్టుబడి రవికుమార్ పార్టీ గెలుపునకు ఎనలేని కృషి చేశారన్నారు. ఎన్నికల సమయంలో 35 నియోజకవర్గాలకు కోఆర్డినేటర్ గా వ్యవహరించిన రవికుమార్, అన్నివర్గాల వారిని సమన్వయం చేసుకొని ముందుకు సాగారన్నారు. నేడు సైన్స్ అండ్ టెక్నాలజీ అకాడమీ ఛైర్మన్ గా ఆయన చేపట్టిన బాధ్యతలు, ఆయన రాజకీయ ఎదుగుదలలో కేవలం తొలిమెట్టేనని, భవిష్యత్ లో ఆయన మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ప్రత్తిపాటి ఆకాంక్షించారు.

# డాక్టర్ వెంకటేష్ కు ఆర్ఎల్ ఠాకూర్ అవార్డు




**రాజమహేంద్రవరం అక్టోబర్ 06 (అఖండ భూమి న్యూస్):** రాజమహేంద్రవరానికి చెందిన శాస్త్రవేత్త డాక్టర్ పిల్లి వెంకటేష్ ప్రతిష్టాత్మక డాక్టర్ ఆర్ఎల్ ఠాకూర్ అవార్డును అందుకోనున్నారు. నగరంలోని ఆల్కాట్ తోటకు చెందిన పిల్లి సత్యనారాయణ కుమారుడైన వెంకటేష్ కోల్కతాలోని సెంట్రల్ గ్లాస్ అండ్ సిరామిక్ రీసెర్చ్ సెంటర్లో సైంటిస్టా పని చేస్తున్నారు. సిరామిక్ విజ్ఞాన, సాంకేతికరంగాల్లో అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా ఆయనను, జంషెడ్పూర్లోని టాటా స్టీల్ సంస్థలో ప్రిన్సిపల్ రీసెర్చర్గా పని చేస్తున్న అనుశ్రీ నాగ్లను సంయుక్తంగా ఈ అవార్డుకు ఎంపిక చేసినట్టు ఇండియన్ సిరామిక్ సొసైటీ గౌరవ కార్యదర్శి డాక్టర్ జితేందు మండల్ తెలిపారు. నవంబర్ 27న ముంబాయి ఐఐటీలో జరిగే ఇండియన్ సిరామిక్ సొసైటీ 89వ వార్షిక సదస్సు ప్రారంభ వేడుకలో డాక్టర్ వెంకటేష్ అవార్డును అందుకుంటారు.

# ఏజెన్సీ యువతకు 100% ఉద్యోగాల హక్కు! ఉద్యమ పిలుపునిచ్చిన సర్పంచ్ ఈతపల్లి మల్లేశ్వరి

**అక్టోబర్ 13న ఐటీడీఏ వద్ద ధర్నాకి సిద్ధమవ్వండి వేటుకూరు గ్రామ సభలో పిలుపు**



**రంపచోడవరంనియోజకవర్గం , అక్టోబర్ 06 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం ఏజెన్సీ ప్రాంత యువతకు 100% ప్రభుత్వ ఉద్యోగాల నియామకాల చట్టం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పోరాట స్ఫూర్తి మళ్లీ చెలరేగింది. మారేడుమిల్లి మండలం వేటుకూరు పంచాయతీ వేటుకూరు గ్రామంలో జరిగిన గ్రామసభలో సర్పంచ్ ఈతపల్లి మల్లేశ్వరి అధ్యక్షతన ఉపాధి హామీ పనుల గుర్తింపు కార్యక్రమం నిర్వహించబడింది.

**ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ**

ఆదివాసి యువతకు తమ భూమిలో, తమ ప్రాంతంలో ఉద్యోగాలు రావడం వారి హక్కు. 100% ఏజెన్సీ నియామక చట్టం వెంటనే అమల్లోకి రావాలి. ఈ డిమాండ్ కోసం అక్టోబర్ 13న సోమవారం ఐటీడీఏ కార్యాలయం వద్ద జరగనున్న ధర్నాలో అందరూ ఒక్కచోట చేరి ఏకకంఠంగా నినదించాలి,"

**అని మల్లేశ్వరి పిలుపునిచ్చారు.**

ఆమె మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనులు సక్రమంగా జరుగుతున్నాయా అనే అంశంపై గ్రామస్థాయి పర్యవేక్షణ బలపడాల్సిన అవసరం ఉందని, ప్రజల భాగస్వామ్యం ఎంత ఎక్కువైతే అంత పారదర్శకత సాధ్యమవుతుందని పేర్కొన్నారు. గ్రామ సభలో గ్రామ పెద్దలు దూడ విజయభాస్కరరావు, గొర్రె జగన్నాథరావు, కత్తుల రామిరెడ్డి, కత్తుల సోమిరెడ్డి, ఈతపల్లి సత్యనారాయణరెడ్డి, తీగల అర్జున్ తదితరులు పాల్గొన్నారు. సభలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై, 100% ఉద్యోగాల చట్టం కోసం కదలాలి %-% కాపాడాలి %-% సాధించాలి! అనే నినాదాలతో మారుమోగించారు. ఆదివాసుల హక్కు %-% మన గళం!" అంటూ గ్రామస్తులంతా ఏకమై నినదించారు.

# నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 50 వేలు ఇవ్వాలి

**సిపిఐ మండల కార్యదర్శి సుల్తాన్**



**తుగ్గలి అక్టోబర్ 06 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రమైన తుగ్గలి తహసిల్దార్ కార్యాలయం నందు సిపిఐ మరియు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా పార్టీ పిలుపుమేరకు అధిక వర్షాల వల్ల మండలంలో దెబ్బతిన్నటువంటి పంటలన్నిటిని అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రతి ఎకరాకు 50వేల రూపాయలు చొప్పున పంట నష్టపరిహారం ఇవ్వాలని మరియు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని అదేవిధంగా బ్యాంకుల్లో రైతులకు ఉండబడినటువంటి అప్పులన్నింటిని పూర్తిగా మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ తాసిల్దార్ కార్యాలయం ఎదుట మండల సహాయ కార్యదర్శి హనుమేష్ అధ్యక్షతన వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి చదువులు కాశీనాథ్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి వినోదు ,రాంపల్లి సీనియర్ నాయకులు టైలర్ లాల్, నరసింహుడు, రామకొండ ప్రతాపు, మద్దిలేటి, ఆయా గ్రామాల రైతులు పార్టీ ప్రజాసంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు.

అఖండ భూమి

మంగళవారం 07-10-2025

# స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలి....

కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు దశ దిశ నిర్దేశం చేసిన ఉపేందర్ రెడ్డి...



**ఆలేరు అక్టోబర్ 6. (అఖండభూమి న్యూస్):** త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు దశ దిశ నిర్దేశం చేశారు. సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు మండలంలోని గుండ్లగూడెం గ్రామంలో గల కేబీఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన మండల స్థాయి విస్తృత సమావేశానికి మండల అధ్యక్షులు కొండ్రాజ్ వెంకటేశ్వరరాజు అధ్యక్షత వహించగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గత కెసిఆర్ ప్రభుత్వం స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసి, సర్పంచులను కూలీలుగా మార్చిందని ఆరోపించారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం స్థానిక సంస్థలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ, గత శాసనసభ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తూ, ప్రజల హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించిందని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో మండలంలోని అన్ని ఎంపీటీసీ, జడ్పిటిసి సభ్యులతో పాటు సర్పంచులు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులను గెలిపించుకోవాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమం, అభివృద్ధి ఫలాలు పొందుతున్న ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం పార్టీ శ్రేణులు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నియోజకవర్గానికి చేస్తున్న కృషిని ప్రజలకు వివరించి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం ప్రజలను ఓట్లు అభ్యర్థించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీపీ గంధమల్ల అశోక్, తాజా మాజీ ఎంపీటీసీల ఫోరం జిల్లా ఉపాధ్యక్షులు ఆరే ప్రశాంత్ గౌడ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి, మదర్ డైరీ డైరెక్టర్ బత్తుల నరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిలుకు కిష్టయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏం ఏస్ విజయ్ కుమార్,, మాజీ సర్పంచ్ చింతకింది మురళి, అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల నేతలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆర్డీవో కు వినతి పత్రం అందజేస్తున్న : దళిత నాయకులు..



**చందూర్/మునుగోడు అక్టోబర్ 06 (అఖండ భూమి న్యూస్):** ఈరోజు చందూరు మండల కేంద్రంలో రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో నాంపల్లి మండలం స్వాములవారి లింగోటం ఇందిరమ్మ ఇళ్ల పట్టా లబ్ధిదారుల జాబితా మరియు సర్వేనెంబర్ కొరకు చందూరు ఆర్డిఓ శ్రీదేవి వినతి పత్రం అందజేసి, 151 లో గతంలో 1975 సంవత్సరంలో ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ చేయడం జరిగింది గతంలో ఇచ్చిన పట్టాల పంపిణీలోని లబ్ధిదారుల జాబితా మరియు ప్లాట్ల నమూనా పత్రాలను నాకులను ఇచ్చుట గురించి ఆర్డీవోకు వినతిపత్రం అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు- కురుపాటి గణేష్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ నాంపల్లి మండల అధ్యక్షులు దామెర దేవేందర్,

# రాహుల్ గాంధీ పిలుపుమేరకు ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం




**రంగారెడ్డి అక్టోబర్ 06 (అఖండ భూమి న్యూస్):** వోట్ చోరీని అడ్డుకోవడానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు సంఘటితంగా పోరాడాలని టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు ఎంఎల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ,తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఆదేశాల మేరకు శేరిలింగంపల్లిలో కాంగ్రెస్ పోరాటం చేస్తామన్నారు. గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత,పార్లమెంట్ సభ్యుడు రాహుల్ గాంధీ ఇచ్చిన పిలుపు మేరకు,ప్రజాస్వామ్య పరిరక్షణకు నిదర్శనంగా దేశవ్యాప్తంగా “వోట్ చోరీ వ్యతిరేక కార్యక్రమం”ను కాంగ్రెస్ పార్టీ ఘనంగా నిర్వహిస్తోందని,అందులో భాగంగా తెలంగాణా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రివర్యులు ఏ రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముందుకు సాగుతున్నామని,ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాలని, ప్రతి ఓటు పవిత్రమైనదని, ప్రజల హక్కులను హరించే ఓటు చోరీ వంటి చర్యలను అరికట్టాలని పిలుపునిచ్చారు. టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ బలపడాలంటే ఓటు హక్కు కాపాడబడాలని,ప్రతి పౌరుడు తన ఓటును స్వేచ్ఛగా వినియోగించే హక్కు కలిగి ఉన్నాడని,ప్రజలలో అవగాహన కల్పించే ర్యాలీలు,చర్చావేదికలు. బహిరంగ సభల ద్వారా ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రజలకువివరించలని,ప్రజల ఓటు విలువను మోసం చేసే ఏ చర్యకూ కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకంగా పోరాటం చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, యువత,మహిళా నాయకులు,స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు సిజేఐపై జరిగిన దాడి హైయనీయం

నిందితులని కఠినంగా శిక్షించాలి....

ప్రజా పోరాట సమితి డిమాండ్...



**ఆలేరు అక్టోబర్ 6. (అఖండభూమి న్యూస్):** భారతదేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు సిజెఐ ప్రధాన న్యాయమూర్తి గవాయిపై సనాతన హిందూ ధర్మం పేరిట ఒక ఉగ్రవాది అవమానకరమైన పద్ధతుల్లో చెప్పు విసరడాన్ని సభ్య సమాజం తరలించుకునే అంశం అని ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు నూనె వెంకటస్వామి అన్నారు. సనాతన ధర్మాన్ని తామే మోస్తున్నామని చెప్పే దుర్మార్గ మతోన్మాదుల చర్యలను తిప్పికొట్టేందుకు భారత సమాజం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ దేశంలో సనాతన ధర్మం అంటే దళితుడిగా అంబేద్కర్ మార్గంలో ప్రయాణించిన ప్రస్తుత సిజెఐ గవాయ్ లౌకిక ప్రజాస్వామ్య పునాదులను, భారత రాజ్యాంగ ప్రతిపాదికన కాపాడుతున్న నేపథ్యంలో దుర్మార్గ, చూస్తా సనాతన ధర్మం పేరిట న్యాయవాది రూపంలో ఉన్న ఉగ్రవాది ఇటువంటి ఘాతుకానికి పాల్పడడం సిగ్గుచేటని అన్నారు. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి, హోంమంత్రి లాంటి రాజ్యాంగబద్ధమైన పదవులలో ఉన్నవారు ఈ అంశాన్ని ఎలా స్పందిస్తారో చూడాల్సిందేనని చెప్పారు. దేశంలో చత్రురువానశ్రమ ధర్మాన్ని బలపరుస్తున్న కాషాయగలం ఇలాంటి ఘాత్కాలకు పాల్పడితే, ప్రజల నుండి ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. దాడికి పాల్పడిన నిందితుడిని చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు....


# ఎన్నికల వేళ బీఆర్ఎస్ పార్టీ కి బిగ్ షాక్..

ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 06 (అఖండ భూమి న్యూస్):** ఎల్లారెడ్డి నియోజకవర్గం ు రామారెడ్డి మండల బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, పి ఎ సి ఎస్ సొసైటీ డైరెక్టర్ రాజేందర్, గిద్ద గ్రామానికి చెందిన మాజీ వార్డ్ మెంబర్స్ నర్సవ్వ, రాజవ్వ, రమేష్ రెడ్డి, సీనియర్ నాయకులు లింబ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తో పాటు 30 మంది నాయకులు బీఆర్ఎస్ పార్టీని వీడి, ఎమ్మెల్యే మదన్ మోహన్ గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ు ఎమ్మెల్యే మదన్ మోహన్ నాయకత్వంలో రామారెడ్డి మండలంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చూసి ఆకర్షితులమయ్యాం. ప్రజల కోసం నిజమైన సేవ చేయడానికి కాంగ్రెస్ పార్టీలో చేరాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ప్రవీణ్ గౌడ్, రామారెడ్డి మాజీ సర్పంచ్ రంగు రవీందర్, ఏఎంసి డైరెక్టర్ రవుఫ్, మండల ఉపాధ్యక్షులు, మండల కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ, మండల బిసి సెల్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు అరవింద్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను రక్షించాల్సిన అధికారులే, అక్రమాలకు పాల్పడుతున్నారు.....



**యాదగిరిగుట్ట అక్టోబర్ 6. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, యాదగిరిగుట్ట మండలంలోని రామాజీపేట గ్రామ పరిధిలోని ప్రభుత్వ, పట్టా భూమి నుండి గ్రామంలోని చెరువు అలుగు వెళ్లే ఎఫ్టిఎల్ కాలువలను రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమంగా పూడ్చి, ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న విషయాన్ని నీటిపారుదల శాఖ, రెవిన్యూ, పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఎలాంటి ప్రయోజనం లేదని స్వచ్ఛంద కార్యకర్త మక్కల దుర్గయ్య ఆరోపించారు. చెరువు నుండి వెళ్లే నీరుకు సమీపంలోని టీ హమ్వెంచర్ కు మద్దతుగా నిలుస్తున్న నీటిపారుదల శాఖ అధికారులు, రెవిన్యూ, పంచాయతీ అధికారులపై సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. సంబంధిత అధికారులపై ఆర్టిఐ కార్యకర్తలు తెలంగాణ లోకాయుక్తలో కేసు వేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు మద్దతుగా అధికారులే కోర్టుకు వెళ్ళమని ఫిర్యాదుదారులను దబాయించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ప్రభుత్వ భూమికి ఎన్వోసీ ఎలా ఇచ్చారని నిలదీశారు. అక్రమాలకు పాల్పడుతున్న అధికారులపై శాఖా పరమైన చర్యలు తీసుకోకుంటే ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు....

# గోకవరం దేవిచౌక్‌లో కనకదుర్గమ్మ రథోత్సవం అంగరంగ వైభవంగా

వేలాదిగా తరలివచ్చిన భక్తులు %-% అడుగడుగున హారతులతో మురిసిన మహిళలు

దళిత, ముస్లిం కుటుంబాలకు కంబాల శ్రీనివాసరావు ఆర్థిక సహాయం









**గోకవరం, అక్టోబర్ 06 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం దేవిచౌక్ శ్రీశ్రీశ్రీ కనకదుర్గ అమ్మవారి నూతన రథోత్సవం ఆదివారం రాత్రి అద్భుతంగా, ఆధ్యాత్మికోత్సాహంతో జరిగింది. వేలాది మంది భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. అడుగడుగున మహిళలు దీపాలు పట్టి హారతులు ఇవ్వడంతో గోకవరం అంతా భక్తిరసంతో మునిగిపోయింది. విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు స్వయంగా 50 లక్షల రూపాయల వ్యయంతో కొత్త రథాన్ని తయారు చేయించి అమ్మవారికి సమర్పించారు. శనివారం రథప్రారంభోత్సవం జరిగి, ఆదివారం ఉదయం కంబాల శ్రీనివాసరావు దంపతులు ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించి, భక్తుల సమక్షంలో శిఖర ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రథాన్ని నిర్మించిన కోరుకొండ మండలం శ్రీరంగపట్నం కళాకారులను శ్రీనివాసరావు శాలువా కప్పి, పూలమాలతో సత్కరించారు. అనంతరం కోరుకొండ డీఎస్పీ శ్రీకాంత్, సీఐ సత్యకిషోర్, ఎస్ఐలు పవన్ కుమార్, నాగార్జున లతో కలిసి ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని, కొబ్బరికాయ కొట్టి రథోత్సవాన్ని ప్రారంభించారు. ప్రారంభంలో కంబాల శ్రీనివాసరావును గజమాలతో ఘనంగా సత్కరించారు. రథోత్సవం దేవిచౌక్ ఆలయం నుండి డ్రైవర్స్ కాలనీ వరకు ప్రారంభమై, అక్కడి నుండి బేతాళ, బోనం, కేరళ, తంబోలా, కోయి డాన్సులు, కాళికా అవతారాలు, కోలాటాలు, గరగ నృత్యాలు, మంగళ వాయిద్యాలు, విద్యుత్ దీపాలంకరణ, బాణసంచా కాల్పులతో అంగరంగ వైభవంగా ప్రధాన రహదారి మీదుగా శివాలయం వరకు సాగింది. ఈ సందర్భంగా వేలాది మంది భక్తులు, మహిళలు హారతులు పట్టి అమ్మవారిని ఆరాధించారు. కార్యక్రమంలో రామసేన సభ్యులు, దేవిచౌక్ ఆలయ కమిటీ, సేవకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దళిత, ముస్లిం కుటుంబాలకు కంబాల శ్రీనివాసరావు అండ గోకవరం పరిధిలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన దళిత, ముస్లిం కుటుంబాలకు విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు సాయం అందించారు. స్థానిక బంగాలీపేట, అంబేద్కర్ కాలనీ, పాత గుబ్బాలమ్మ వీధులకు చెందిన వజ్రంగి రఘు, షేక్ మీరా సాహెబ్, గంపల భజనయ్యలు కుటుంబాలకు ఆయన ఒక్కొక్కరికి రూ. 5,000 నగదు, 26 కేజీల చొప్పున బియ్యం అందించారు. మొత్తంగా రూ.15,000 మరియు 78 కిలోల బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు వరసాల ప్రసాద్, బత్తుల నానాజీ, పెద్దడా వెంకన్నదొర, మందపాటి సతీష్ తదితరులు సమన్వయం చేసి, మృతి చెందిన కుటుంబాలను పరామర్శించి సాయం అందజేశారు.

# ప్రజా ప్రభుత్వం ప్రజాసమస్యల పరిష్కారాన్ని తన బాధ్యతగా భావిస్తుంది : ప్రత్తిపాటి



ప్రజల కష్టాలు, బాధలు పరిష్కరించడం ఇష్టం లేకనే జగన్.. ఐదేళ్లపాటు పరదాలు, పోలీస్ పహారాల చాటునుంచి పాలన సాగించాడు..

ప్రజాసమస్యల పరిష్కార వేదికలో భాగంగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన మాజీమంత్రి ప్రత్తిపాటి.

**చిలకలూరిపేట అక్టోబర్ 06 (అఖండ భూమి న్యూస్ ):** ప్రజల సమస్యలతో పాటు, వారి బాధలు, ఇబ్బందుల పరిష్కారాన్ని కూటమిప్రభుత్వం తన బాధ్యతగా భావిస్తుందని, ప్రజాప్రభుత్వం అధికారంలో ఉండబట్టే ప్రజలు స్వేచ్ఛా, సంతోషాలతో ప్రశాంతంగా జీవిస్తున్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. ఐదేళ్ల పాలనలో జగన్ ఏనాడూ ప్రజల ముఖంచూడటానికి కూడా ఇష్టపడలేదని, వారి సమస్యలు, కష్టాలు వినడం ఇష్టం లేకనే ఆయన ఐదేళ్లపాటు పరదాలు, పోలీసుల చాటునుంచే పాలన సాగించాడన్నారు.సోమవారం ఆయన స్థానిక క్యాంపు కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అనంతరం అధికారులు, ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.

**టిడ్కో సముదాయంలో అర్హులైన వారికి ఇళ్లు కేటాయించండి**

పట్టణంలోని పేదలకు కేటాయించిన టిడ్కో ఇళ్లను పాడుపెట్టకుండా లబ్ధిదారులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని, లేనిపక్షంలో ఆ ఇళ్లను అర్హులైన ఇతరులకు కేటాయిస్తామని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. ఇందుకు సంబంధించిన విధివిధానాలపై అధికారులు ఇప్పటికే కసరత్తు ప్రారంభించారని చెప్పారు. తమకు ఇళ్లు ఇప్పించాలని కోరుతూ వచ్చిన అర్జీలపై ప్రత్తిపాటి పై విధంగా స్పందించారు. గ్రామాలు, పట్టణాల్లోని నిరుపేదలకు ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం త్వరలోనే స్థలాలు కేటాయిస్తుందన్నారు. దీపావళి నాటికి 3 లక్షల గృహ ప్రవేశాలు జరగాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా, అధికారులు గృహప్రవేశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రత్తిపాటి సూచించారు. టిడ్కో ఇళ్ల లబ్ధిదారులతో మాట్లాడి, వారికి అవసరం లేని ఇళ్లను సద్వినియోగం చేసుకునే ఇతరులకు కేటాయించాలని ఆయన అధికారుల్ని ఆదేశించారు.

**పారిశుధ్య, తాగునీటి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి..**

వర్షాకాలంలో తలెత్తే సీజనల్ వ్యాధులు, ఇతర రోగాల వ్యాప్తి నిరోధానికి అధికార యంత్రాంగం శ్రద్ధతో పనిచేయాలని, పట్టణ, గ్రామ వీధుల్లో నిరంతరం బ్లీచింగ్, ఫాగింగ్ చేయించాలని ప్రత్తిపాటి చెప్పారు. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలన్నారు. డయేరియా, మలేరియా వంటి వ్యాధుల నియంత్రణకు అవసరమైన అన్నిచర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో ఎరువుల సమస్య లేదని, వైసీపీ నేతలు కావాలనే లేని సమస్యల్ని ఉన్నట్టుగా చిత్రీకరించి ప్రజల్ని రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతున్నారని ప్రత్తిపాటి తెలిపారు.

# రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో గులాబీ గళం గుబాలిస్తుంది

టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హరిదీప్ రెడ్డి ఆశాభావం....



**ఆత్మకూర్ ఎం అక్టోబర్ 6.(అఖండభూమి న్యూస్):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ఆలేరు నియోజకవర్గ వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించి, ఆలేరు నియోజకవర్గాన్ని గులాబీ మయంగా మారుస్తామని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సి హెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి అన్నారు. సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా, ఆత్మకూర్ ఎం మండల కేంద్రంలోని పిఎస్ గార్డెన్లో జరిగిన మండల విస్తృతస్థాయి సమావేశానికి మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ అధ్యక్షత వహించగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఆత్మకూరు ఎం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలను, ఎంపీటీసీ, జడ్పిటిసి స్థానాలను, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులను గెలిపించుకోవాల్సిన బాధ్యత పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఉందని అన్నారు. గ్రామపంచాయతీ పరిధిలోని అందరు నాయకులు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. అభ్యర్థుల గెలుపు కోసం తన వంతు సహాయ, సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల లబ్ధి పొందిన ప్రజలు నేటికీ బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయలేక, ప్రజలను మోసం చేస్తుందని ఆరోపించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకొని, ఆలేరు నియోజకవర్గాన్ని గులాబీ మయంగా చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూరెళ్ల తాజా మాజీ సర్పంచ్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు భాషబోయిన ఉప్పలయ్య యాదవ్, రైతుబంధు సమితి మాజీ మండల అధ్యక్షులు యాస ఇంద్రారెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు ప్రతికంఠం పూర్ణచందర్ రాజు, మాజీ వైస్ ఎంపీపీ బూడిద రాములు, ఆత్మకూర్ తాజా మాజీ ఎంపీటీసీ సభ్యురాలు యాస కవిత, సింగారం తాజా మాజీ ఎంపీటీసీ సభ్యులు పల్లెర్ల సత్యనారాయణ, నాయకులు కాలే మల్లేష్, మాజీ ఎంపీపీ ప్రతికంఠం హేమలత రాజు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కాంభోజు భాను ప్రకాష్, మండల ప్రధాన కార్యదర్శి పంజాల వెంకటేష్, యాస రంగారెడ్డి, మామిడి శ్రీనివాస్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు, పారుపల్లి తాజా మాజీ సర్పంచ్ లగ్గాని రమేష్ గౌడ్, మాజీ సర్పంచులు నాయి నరసింహారెడ్డి, కోల సత్తయ్య, ఘనగాని మాధవి మల్లేశం, కొరటికల్ మాజీ సర్పంచులు కొడియాల యాదగిరి గౌడ్, పెండెం పురుషోత్తం, మాజీ జిల్లా రైతుబంధు డైరెక్టర్ బిసు ధనలక్ష్మి, మహిళా విభాగం అధ్యక్షురాలు సోలిపురం అరుణ, మండల మైనార్టీ విభాగం అధ్యక్షులు ఎండి అజ్జుముద్దీన్, జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు దేవరపల్లి ప్రవీణ్ రెడ్డి, మండల అధ్యక్షులు బతికంఠం శాంతం రాజ్, మండల అధ్యక్షులు చుంచు నాగరాజు, నాయకులు గజ్జెల్లి మహేష్, గడ్డం సతీష్ గౌడ్, నాతి మల్లికార్జున్, పంజాల రాజు, మహమ్మద్ అహ్మద్, యాస మహేందర్ రెడ్డి, గట్టు విశాల్, కిషన్ రెడ్డి, ఏనూతల వంశీకృష్ణ, కూరెళ్ల మణికుమార్, తదితరులు పాల్గొన్నారు....

# బీసీలకు 42% రిజర్వేషన్ల సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు....

టీఆర్పి అధినేత చింతపండు ఆరోపణ....



**ఆలేరు అక్టోబర్ 6. (అఖండభూమి న్యూస్):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పి) అధినేత, ఎమ్మెల్సీ చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న ఆరోపించారు. సోమవారం నాడు ఢిల్లీ కేంద్రంలోని సుప్రీంకోర్టు ఆవరణలో ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చీకట్లో గొంగడి కప్పుకొని చాటుగా రిజర్వేషన్లు ఇవ్వచ్చా లేదా అని రాష్ట్ర ప్రభుత్వం చూస్తుందని చలోక్తులు విసిరారు. మాకు హక్కుగా రావాల్సిన రిజర్వేషన్లు, రావాల్సింది నేను స్పష్టం చేశారు. బీసీలకు రిజర్వేషన్లు రాకుండా అడ్డుకోవాలని హైకోర్టు, సుప్రీంకోర్టులో కేసులు వేశారని ఆరోపించారు. పిటిషన్ వెనక్కి తీసుకోవాలని బిసి సమాజం తరఫున వారికి విజ్ఞప్తి చేశారు. అయినా మేము పిటిషన్ వాపస్ తీసుకోకుండా ఇలాగే మొండికేస్తాం అంటే మాత్రం తెలంగాణ రాష్ట్రంలో సరికొత్త ఉద్యమం, తిరుగుబాటు పుడుతుందని హెచ్చరించారు. అనంతరం జరిగే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. రెడ్డి ముఖ్యమంత్రి జీవో ఇస్తే, రెడ్డి సామాజిక వర్గం వారు పిటిషన్ వేసి, రెడ్డి న్యాయవాది వాదించిండని అన్నారు. బీసీలను పిచ్చోళ్లను చేస్తూ, హైకోర్టు, సుప్రీంకోర్టుల చుట్టూ చూసేలా చేసి, మమ్మల్ని మోసగిస్తున్నారని మండిపడ్డారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రాకపోతే దానికి పూర్తి బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్, నాయకులు శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు....

# నియోజకవర్గస్థాయి ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల సన్నాక సమావేశం



**బెల్లంపల్లి అక్టోబర్ 06(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గస్థాయి ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల సన్నాక సమావేశం బెల్లంపల్లి పట్టణంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నంగునూరు వెంకటేశ్వర్ గౌడ్,మాజీ ఎమ్మెల్యే అమురాజుల శ్రీదేవి, పాల్గొన్నారు.వారితోపాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శులు దుర్గం అశోక్,వెంకటేశ్వర్ రావు,సీనియర్ నాయకులు మున్నరాజ సిసోడియా పాల్గొన్నారు.ఈ సమావేశంలో ముఖ్య అతిథులు మాట్లాడుతూ..రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం,పార్టీ బలోపేతం కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలు,ప్రజా సమస్యల పరిష్కారం వంటి కీలక అంశాలపై చర్చించి,ఎంపీటీసీ, జడ్పీటీసీ లుగా పోటీ చేసే అభ్యర్థుల జాబితాలు సేకరించడం జరిగింది.పార్టీ అత్యధిక స్థానాలు గెలుపొందేలా గ్రామ,మండల, స్థాయిలో విస్తృత ప్రచార కార్యక్రమాలు గడపగడపకు వెళ్లి చేపట్టాలని దిశా నిర్దేశం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అన్ని మండలాల ఎంపీటీసీ,జెడ్పిటిసి ఆశావాహులు జిల్లా కార్య దర్శులు రాచర్ల సంతోష్ కుమార్, రామగొని మహేందర్ గౌడ్,సీనియర్ నాయకులు ప్రలగం తిరుపతి,కోయల్ కార్ గోవర్ధన్,నేన్నెల మండల అధ్యక్షులు అంగళి శేఖర్,భీమిలి మండల అధ్యక్షులు కొంక సత్యనారాయణ,కాసిపేట మండల అధ్యక్షులు సూరం సంపత్ కుమార్, కన్నెపల్లి మండల అధ్యక్షులు మైదం ఆషన్న,బెల్లంపల్లి పట్టణ అధ్యక్షురాలు ధార కళ్యాణి,అలాగే అన్ని మండలాల పాదాధికారులు తదితరులు పాల్గొన్నారు...

# నవంబర్ 11న జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక....

**హైదరాబాద్ అక్టోబర్ 6. (అఖండభూమి న్యూస్):** తెలంగాణలోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక షెడ్యూల్ను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. నవంబర్ 11న ఉప ఎన్నిక పోలింగ్ నిర్వహించనున్నట్లు ఈసీ వెల్లడించింది. నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నట్లు తెలిపింది. జూబ్లీహిల్స్ అసెంబ్లీ పరిధిలో 3,92, 669 మంది ఓటర్లు ఉన్నారని ఎన్నికల కమిషన్ స్పష్టం చేసింది. నామినేషన్ల ప్రారంభం అక్టోబర్ 13 నామినేషన్ల తుదికడుగు కాగా అక్టోబర్ 21న నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ లకు తుది గడువు ప్రకటించింది. అక్టోబర్ 24న అని ఎన్నికలకు సంఘం తన షెడ్యూల్లో ప్రకటించింది....

# అక్కడ స్టే ఇవ్వకుంటే, ఇక్కడకు వస్తారా....

**బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్ను కొట్టివేసిన సుప్రీంకోర్టు....**

**న్యూఢిల్లీ అక్టోబర్ 6. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీల రిజర్వేషన్లకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్ను సోమవారం నాడు సుప్రీంకోర్టు తిరస్కరించింది. వంగ గోపాల్ రెడ్డి రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ఇవ్వడాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం పాఠకులకు తెలిసిందే. ఈ నేపథ్యంలోనే తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించిందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవోను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ను దేశ అత్యున్నత సర్వోన్నత న్యాయస్థానం సోమవారం నాడు కొట్టివేసింది. ఈ అంశంపై ఇప్పటికే హైకోర్టులో విచారణ జరుగుతున్నందున తాము జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం రిజర్వేషన్లకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్ పై విచారణ చేపట్టింది. ఈ అంశం హైకోర్టు లో విచారణలో ఉండగా ఇక్కడికి ఎందుకు వచ్చారని పిటిషనర్ తరపు న్యాయవాదిని ప్రశ్నించింది. దీనికి న్యాయవాది బదులు ఇస్తూ, హైకోర్టు స్టే ఇచ్చేందుకు నిరాకరించిందని న్యాయస్థానానికి తెలిపారు. అక్కడే స్టే ఇవ్వడానికి నిరాకరిస్తే, ఇక్కడికి వస్తారా అని వ్యాఖ్యానిచ్చిన ధర్మాసనం, కేసు హైకోర్టులో పెండింగ్లో ఉన్నందున విచారణకు స్వీకరించలేమని చెబుతూ పిటిషన్ను తిరస్కరించింది. స్థానిక సంస్థల ఎన్నికలలో ఎస్సి, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు మొత్తం 50 శాతానికి మించకూడదన్న సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధంగా తెలంగాణ ప్రభుత్వం జీవో జారీ చేసిందని వంగ గోపాల్ రెడ్డి తన పిటిషన్ లో ఆరోపించారు. ఎస్సీలకు 15%, ఎస్టీలకు 10 శాతం, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంతో మొత్తం కోట 67 శాతానికి చేరిందని, ఇది చట్ట విరుద్ధమని పిటిషనర్ పేర్కొన్నారు. జీవో నెంబర్ 9ని తక్షణమే రద్దు చేయాలని ఆయన కోరారు. ఈ పిటిషన్ లో మాధవరెడ్డి, చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్నలు కూడా ఇంప్లీడ్ అయ్యారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సెప్టెంబర్ 26న జీవో నెంబర్ 9ను జారీ చేసి,



స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు అవకాశం కల్పించింది. ఈ జీవో ఆధారంగానే రాష్ట్ర ఎన్నికల సంఘం అక్టోబర్ 9 నుండి 11 వరకు ఐదు దశలలో ఎంపీటీసీ, జడ్పిటిసి సభ్యులు, సర్పంచులు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యుల ఎన్నికల కోసం షెడ్యూల్ను ప్రకటించింది. సుప్రీంకోర్టు తీర్పు ప్రభుత్వానికి పెద్ద ఊరట కలిగించింది అని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.....


# గ్యాస్ సిలిండర్ లీక్ నలుగురికి తీవ్ర గాయాలు




















- ముగ్గురు పరిస్థితి విషమం..
- పట్టించుకోని ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ..
- గ్రామాలలో అవగాహన లేకపోవడంతోనే ప్రమాదాలు..
- రెండు నెలలలో మూడు స్థానాలలో వరుసగా గ్యాస్ ప్రమాదాలు...
- నిమ్ముకునేదెక్కినట్లు ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ...
- డెలివరీ బాయ్ లతోనే ప్రమాద నష్టపరిహారం ఇప్పించేందుకు ప్రయత్నం..
- కర్నూలు జిల్లాలో ఇండియన్ గ్యాస్ ఎక్కువగా ప్రమాదాలకు గురవుతున్నట్లు సమాచారం.

**కర్నూలు/ వెల్దుర్తి, అక్టోబర్ 06 (అఖండ భూమి న్యూస్):** వెల్దుర్తి మండలం బోయనపల్లె గ్రామంలో అర్ధరాత్రి చోటుచేసుకున్న గ్యాస్ సిలిండర్ అగ్నిప్రమాదం స్థానికులను భయాందోళనలకు గురి చేసింది. చిన్న ఇంట్లో అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో గర్భిణి సువర్ణతో పాటు వడ్డే నాగరాజు, చిన్నారులు చరణ్, అనిల్ గాయాలపాలయ్యారు. మంటలు వేగంగా వ్యాపించడంతో పరిస్థితి విషమమైంది. గ్రామస్తుల సకాల జోక్యంతో మంటలను ఆర్పగలిగినా బాధితుల ప్రాణాలు కాపాడటానికి వెంటనే వారిని కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాల్సి వచ్చింది. ప్రస్తుతం ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు చెబుతున్నారు. ఇలాంటి సంఘటనలు వరుసగా జరుగుతున్నా గ్యాస్ ఏజెన్సీల నిర్లక్ష్యం ప్రశ్నార్థకమవుతోంది. గ్యాస్ డెలివరీ సమయంలో సిలిండర్ లీకేజీ పరీక్షలు సరిగా చేయకపోవడం, వినియోగదారులకు భద్రతా మార్గదర్శకాలు తెలియజేయకపోవడం, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు లేకపోవడం వల్లే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయి అని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ప్రాణాలు పణంగా పెట్టి వ్యాపారం చేసుకుంటున్న ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధితులకు తగిన పరిహారం అందించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. "ప్రాణం కంటే విలువైనది ఏమీ లేదు. గ్యాస్ ఏజెన్సీలు కనీస భద్రతా నియమాలను కూడా పాటించకపోతే ఇలాంటి ప్రమాదాలు ఆగవు" అని గ్రామాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ ఘటనతో మరోసారి ఇంధన సంస్థల భద్రతా ప్రమాణాలు, ప్రభుత్వ పర్యవేక్షణలో ఉన్న లోపాలు బహిర్గతమయ్యాయి. గ్రామాల్లో గ్యాస్ వినియోగంపై అవగాహన శిబిరాలు నిర్వహించి, సిలిండర్ డెలివరీ సమయంలో సీల్స్, లీకేజీ టెస్టులు తప్పనిసరిగా చేయించాలని ప్రజలు కోరుతున్నారు. బాధితులు న్యాయం పొందేలా ప్రభుత్వం, సంబంధిత ఉన్నతాధికారులు తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. గ్యాస్ ఏజెన్సీ నిర్లక్ష్యం వల్ల ప్రాణాలు పోతుంటే, కేవలం విచారం వ్యక్తం చేయడం సరిపోద పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కఠినమైన చట్టపరమైన చర్యలే భవిష్యత్‌లో ఇలాంటి విషాదాలను నివారించగలవనీ విశ్లేషకులు భావిస్తున్నారు.

# వెల్దుర్తి నాగుల వంక అపహరణ ప్రజల ఆవేదన



**వెల్దుర్తి అక్టోబర్ 06 (అఖండ భూమి న్యూస్):** కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం వెల్దుర్తి గ్రామంలో ప్రజలకు అత్యంత ప్రాధాన్యం గల నాగుల వంక అపహరణకు గురైన ఘటన వెలుగులోకి వచ్చింది. నాగుల వంక కొసనపల్లె గ్రామం పొలమేర నుంచి ప్రారంభమై, నాగులాపురం పొలమేరలో కలుస్తుంది. వెల్దుర్తి శివారులోని 232 సర్వే నంబర్లలో రెండు పాయలుగా విడిపోయిన ఈ వంక, ఒక పాయ 244, 245, 247, 213, 212 సర్వే నంబర్లలో ప్రవహించగా, మరొక పాయ 213, 214 సర్వే నంబర్లలో కొనసాగుతుంది. ఈ రెండు పాయలు చివరగా 207 సర్వే నంబరులో కలసి నాగులాపురం వైపు సాగుతాయి. కానీ, 244, 245, 247 సర్వే నంబర్లలో నాగుల వంక ప్రవాహాన్ని కొంతమంది వ్యక్తులు అపహరించుకున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. గ్రామ ప్రజల అభిప్రాయం ప్రకారం, వంక మార్గాన్ని ఆక్రమించడం వలన రైతులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో, వెల్దుర్తి ప్రజలు తహసీల్దార్‌ను కలసి వంకను తిరిగి వెతికించి, సాంప్రదాయ మార్గంలో ప్రవహించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజల ఆశలు "నాగుల వంక మా జీవనాధారం. దయచేసి వంకను తిరిగి మాకు అందించాలి" అని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన ప్రజలు వెల్దుర్తి తాసిల్దార్ కార్యాలయం నందు వినతి పత్రం అందించడం జరిగింది.

# క్షేత్రస్థాయిలో పంట నష్టపరిహారాన్ని అంచనా వేయాలి ... సిపిఐ కృష్ణ

**రెవిన్యూ -వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయిలో పంట నష్టం ను అంచనా వేసి నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ: 50,000/- లు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.**



**వెల్దుర్తి అక్టోబర్ 06 (అఖండ భూమి న్యూస్):** కర్నూలు జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కు పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని,రెవెన్యూ - వ్యయసాయ అధికారులు క్షేత్ర స్థాయిలో పంట నష్టం ను అంచనా వేసి నష్టపోయిన రైతులకు ఒక్క ఎకరానికి రూ: 50,000/- లు నష్టపరిహారం చెల్లించాలని భారత కమ్యూనిస్టు పార్టీ ( సీపీఐ) - ఏ. పి. రైతు సంఘం ల ఆధ్వర్యంలో మండల కార్యదర్శి టి కృష్ణ. సిపిఐ మండల నాయకులు బోయన పల్లె వెంకటేశ్వర్లు సూదేపల్లె.సిపిఐ నాయకులు చంటి. నరసాపురం సిపిఐ ఆంజనేయులు. కలిసి ఎమ్మార్వో కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాల కు కర్నూలు జిల్లా రైతాంగం అతలాకుతలం అయిందని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ లో విస్తారంగా రైతులు అధిక పెట్టుబడులు పెట్టి పంటలు పండించారని, అయితే దురదృష్టవశాత్తు అధిక వర్షాలు కారణంగా పంటలు చేతికి రాకుండా పూర్తిగా దెబ్బతిన్నాయని, దాంతో రైతులు పూర్తిగా నష్టపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. పంట చేతికి వచ్చే సమయంలో భారీ వర్షాలు కారణంగా పంట పొలాల్లో నీళ్లు నిలిచిపోవడంతో పంటలు పూర్తిగా కుళ్లి పోయావని, ఏ రైతును కదిలించిన కన్నీరు పెట్టుకుంటున్నారని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా రైతులు పత్తి, టమోటా, ఉల్లి, కంది, ఆముదం, మిర్చి, కొర్ర, సజ్జ, వేరుశనగ తదితర పంటలు విస్తృతంగా సాగు చేసారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వంకలు- వాగులు దగ్గర చుట్టుపక్కల దెబ్బ తిన్న పంట పొలాలను మాత్రమే అంచనా వేయమని రెవెన్యూ- వ్యవసాయ శాఖల అధికారులు ను అదేశించిందని, ఇది కరెక్టు కాదని ఆయన అన్నారు. మొత్తం పంట పొలాలు నీట మునిగిపోతే వంక, వాగుల చుట్టు పక్కల పొలాలను పరిశీలించడం ఎంతమాత్రం సమంజసం కాదన్నారు. నష్టం జరిగిన ప్రతి పంట పొలంను రెవిన్యూ, వ్యయసాయ అధికారులు క్షేత్ర స్థాయిలో చూడాలని అప్పుడే అధికారులుకు ఎంత నష్టం జరిగిందే విషయం తెలుస్తుందని ఆయన అన్నారు. అరకొరగా పండిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు రోడ్లపై పరపోసే పరిస్థితి దాపురించిందని తెలిపారు.ప్రభుత్వమే కొనుగోలు చేసి గిట్టుబాటు ధరలు కల్పించి రైతులను ఆదుకోవాలని కోరారు. నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం చెల్లించాలని అందుకోసం సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు ఉదృతం చేస్తామని చెప్పారు. వంకలు, వాగులు చుట్టుపక్కల దెబ్బతిన్న పంటల నష్టాన్ని మాత్రమే కాకుండా నష్టపోయిన మొత్తం పంటలను అంచనా వేయాలని ఆ విదంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయాలని ఆయన కోరారు. ఇప్పుడు ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలు వలన రైతులందరికీ న్యాయం జరగదని,కేవలం వాగులు, వంకలు చుట్టు పక్కల ఉన్న పొలాల రైతులకు మాత్రమే న్యాయం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. ప్రతి పొలాన్ని పరిశీలించి నష్టపోయిన ప్రతిరైతుకు నష్టపరిహారం చెల్లించాలని అప్పుడే రైతులందరికీ న్యాయం జరుగుతుందని ఆయన చెప్పారు. నష్టపోయిన రైతులందరికీ ఎకరానికి 50 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించెంత వరకు సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.


# మక్కల కొనుగోళ్లు లేక రైతన్న విలవిల..

**-రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవాలి..**
**-వర్షంలో తడిచి మొలకలు వస్తున్నాయి..**
**-అన్వేష్ రెడ్డి కొనుగోలు చేయించాలి..**
**-కొనుగోలు చేయకుంటే గ్రామాల్లో కాంగ్రెస్ నేతలను రానివ్వం..**
**-మాజీ వైస్ ఎంపీపీ ఈగ గంగాధర్..**




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ అక్టోబర్ 06 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్,రైతులు కష్టపడి పండించిన మక్కలను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కొనుగోలు చేయాలని, లేనిపక్షంలో కాంగ్రెస్ నేతలను రైతులు గ్రామాల్లో రానివ్వమని మాజీ వైస్ ఎంపీపీ, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఈగ గంగాధర్, బిఆర్ఎస్ నందిపేట్ సీనియర్ నాయకుడు నక్కల భూమేష్, బీఆర్ఎస్ నాయకుడు అప్పాల గణేష్ లు హెచ్చరించారు. ఆర్మూర్ మండలం మామిడిపల్లిలో సోమవారం రోడ్లపై ఆరబెట్టిన మొక్కజొన్నలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం మొక్కజొన్నలను కొనుగోలు చేయకపోవడంతో గిట్టుధర లభించక రైతులు ఎకరానికి 15 వేల నుంచి 20 వేలు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చేతికొచ్చిన మొక్కజొన్న పంట వర్షాలకు తడిసి మొలుకలు వస్తున్నాయన్నారు. విత్తన అభివృద్ధి సంస్థ రాష్ట్ర చైర్మన్ అన్వేష్ రెడ్డి అలాయి బలాయి పెట్టడం కాదని, రైతులు కష్టాల్లో ఉన్న సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి గ్రామాల్లో కాంటాలను ప్రారంభించాలన్నారు. అన్వేష్ రెడ్డి ఆర్మూర్ ప్రాంతంలో వెళ్లినప్పుడు రైతులు రోడ్లపై ఆరబెట్టిన మక్కలు కనిపించడం లేదా అని వారు ప్రశ్నించారు. నాలుగు నెలల పాటు కష్టపడి పండించిన మక్కలను క్వింటాలుకు రూ. 1600 నుంచి 1800లకు దళారులు కొనుగోలు చేస్తున్నారన్నారు. దీనివల్ల న రైతులకు క్వింటాల్ కు 600 నుంచి 800 నష్టపోతున్నారని వివరించారు. మక్కలను ప్రభుత్వం కొనుగోలు చేయనట్లయితే కాంగ్రెస్ నాయకులను రైతులు గ్రామాల్లోకి రాకుండా అడ్డుకుంటారని హెచ్చరించారు. రైతులు కష్టాల్లో ఉన్నప్పుడు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఆదుకోవాలని వారు కోరారు. మద్దతు ధర ఇచ్చి ప్రభుత్వం మక్కలను కొనుగోలు చేయనట్లయితే రైతులు ఆందోళన బాట పడతారని హెచ్చరించారు.

# 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న . ఆర్ఎస్ఎస్



**వందేళ్ళ చరిత్రలో దేశ సేవనే లక్ష్యంగా అచంచల త్యాగాలతో వెలిగిన శక్తి ఆర్ఎస్ఎస్.**



**ఏపీ నెట్వర్క్ అక్టోబర్ 06 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) శతజయంతి. విజయదశమి ఉత్సవాలను పురస్కరించుకుని లక్ష్మీపోలవరం గ్రామంలో జరుపుకున్న ఈతకోట ఉప ఖండ స్వయం సేవకులు రావులపాలెం,వందేళ్ల చరిత్రలో దేశ సేవనే లక్ష్యంగా అచంచల త్యాగాలతో వెలిగిన శక్తి ఆర్ఎస్ఎస్.ఉత్సవాలు జరుపుకున్న స్వయం సేవకులు.రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతజయంతి పూర్తి చేసుకున్న సందర్భంగా విజయదశమి ఉత్సవంలో భాగంగా ఆదివారం సాయంత్రం రావులపాలెం మండలం పరిధిలోని లక్ష్మీపోలవరం గ్రామంలో శ్రీ దుర్గాదేవి కళ్యాణ మండపం నందు సంఘ్ ఈతకోట ఉప ఖండ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ ప్రచారకులు ఆర్ ఎస్ ఎస్ వంద సంవత్సరాలు విజయదశమి ఉత్సవాలను నిర్వహించి ఆయుధ పూజ జరుపుకున్నారు 100 సంవత్సరాల ఘన చరిత్ర కలిగిన దేశభక్తి సేవలో మేము కూడా భాగస్వామ్యం అయినందుకు గర్వపడుతున్నానని స్వయం సేవకులు ఆనందం వ్యక్తం చేస్తు సంఘ్ వ్యవస్థాపకుల చిత్రపటాలకు నమస్కరించుకున్నారు 1925 నుండి దేశ సేవలో అభివృద్ధి ఈ దేశం యొక్క నాగరికత సంప్రదాయాలను కాపాడుకోవడంలో గత వందేళ్ల నుండి విశేష కృషి చేస్తు ఎంతో మంది ఉత్తములను నిస్వార్ధపరులను ఈ దేశ సేవకులుగా మలుస్తూ అందించిన ఘనత స్వయం సేవక్ సంఘ్ దని అన్నారు

**ఆర్ఎస్ఎస్ లేకుండా ఈ దేశాన్నిఊహించుకోలేమన్నారు**

వందేళ్ల చరిత్రలో దేశ సేవనే లక్ష్యంగా అచంచల త్యాగాలతో వెలిగిన శక్తి ఆర్ఎస్ఎస్.దేశ సరిహద్దులో సైనికులు, దేశంలోపల రాష్టియ స్వయం సంఘ్ సేవకులు ఈ దేశ రక్షణలో వీళ్ళే ప్రధానంమన్నారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) శతాబ్దపు చారిత్రక విజయదశమి ఉత్సవాల్లో పాల్గొన్న పలువురు సేవకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ నిస్వార్ధ సేవ, క్రమశిక్షణ, దేశభక్తికి నిలువెత్తు నిదర్శనమైన ఆర్ ఎస్ ఎస్ సంస్థ అని అన్నారు వంద సంవత్సరాలుగా ఈ దేశం యొక్క సాంస్కృతిక సామాజిక పునరుజ్జీవనం కోసం కృషి చేస్తోందని తెలియజేశారు రాబోయే శతాబ్దంలో ఆర్ ఎస్ ఎస్ మరింత గొప్ప శిఖరాలను అధిరోహించాలని పలువురు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో పేరిచర్ల సంజయ్, కలిదిండి ప్రసాద్ రాజు, ఇన్నా నరసింహామూర్తి,సతీష్ రెడ్డి, గంద్రోతువీరగోవిందరావు,రాజా, గుప్తా, కూనపరెడ్డి ఈశ్వరరావు, సంఘ్ ఉప ఖండ గ్రామాలకు చెందిన అనేకమంది స్వయం సేవకులు పాల్గొన్నారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559

## జొన్నాడకు జిల్లా స్థాయి స్వచ్ఛాంధ్ర అవార్డు.



**ఆలమూరు, అక్టోబర్ 6( అఖండ భూమి న్యూస్):** జిల్లా స్థాయి స్వచ్ఛాంధ్ర అవార్డుకు మండలంలోని జొన్నాడకు చెందిన 184వ అంగన్‌వాడీ కేంద్ర టీచర్ గెద్దాడ ఆదిలక్ష్మి ఎంపికయ్యారు. ఈమేరకు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రమైన అమలాపురంలో నున్న శ్రీసత్యనారాయణ గార్డెన్స్‌లో సోమవారం కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ చేతుల మీదుగా ఆమె అవార్డును అందుకున్నారు. ఐసీడీఎస్ విభాగంలో అంగన్‌వాడీ కేంద్రాలకు సంబంధించి గ్రామ పంచాయతీ సహకారంతో సంపూర్ణ పారిశుద్ధ్యంలో ఆదిలక్ష్మి ప్రత్యేకతను కనబర్చారు. అందులో భాగంగా జిల్లా స్థాయిలో స్వచ్ఛాంధ్ర అవార్డుకు ఎంపిక కావడం పట్ల కొత్తపేట సీడీపీఓ అధికారి గజలక్ష్మి, సూపర్‌వైజర్లు టిఎన్‌వి.నాగలక్ష్మి, వై.అరుంధతి, బి,వరలక్ష్మి హర్షం వ్యక్తం చేశారు. ఇదే స్ఫూర్తితో మిగతా అంగన్వాడీ కార్యకర్తలు రెట్టించిన ఉత్సాహంతో పనిచేయాలని వారు ఆకాక్షించారు.

## సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయ్ పై మతోన్మాది దాడికి నిరసనగా సిపిఐ దళిత సంఘాలు నిరసన

సుప్రీంకోర్టు న్యాయవాది పై దాడి

భారత రాజ్యాంగం పై దాడి

సిపిఐ జాతీయ సమితి సభ్యులు తాటిపాక మధు




**తూర్పుగోదావరి జిల్లా అఖండ భూమి:** సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి గౌరవనీయులు బిఆర్ గవాయ్ పై మతోన్మాది అడ్వకేట్ దాడి చేయడానికి నిరసనగా సిపిఐ దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో స్థానిక గోదారిగుంట అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశాయి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ జాతీయ సమితి సభ్యులు తాటిపాక మధు మాట్లాడుతూ కింద స్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు ఒక దళిత మేధావి ఎదిగినందుకు మతోన్మాదులు సహించలేకపోతున్నారని అందులో భాగంగానే సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడి చేశారని ఈ దాడి భారత ప్రజాస్వామ్యం రాజ్యాంగంపై దాడి చేసినట్లుగా భావిస్తున్నామని మధు అన్నారు ఒక సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై ఇలాంటి దుశ్చర్య పాల్పడారంటే ఇక సామాన్య దళితులకు ఏ రక్షణ ఉంటుందో అర్థం చేసుకోవాలని ఆయన అన్నారు వెంటనే మత ఉన్మాది అడ్వకేట్ పై కఠిన చర్యలు తీసుకోవాలని వెంటనే ప్రధానమంత్రి స్పందించాలని భారత ప్రభుత్వం ఈ దుచర్యను ఖండించాలని ప్రజాస్వామిక వాదులు అన్ని రాజకీయ పార్టీలు ముందుకు రావాలని మధు కోరారు ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్ దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి శాఖ రామకృష్ణ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కన్వీనర్ నక్క శ్రీనివాసరావు ప్రముఖ న్యాయవాది తోకల ముఖేష్ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ భవాని ఏఐటీయూసీ నాయకులు టి అన్నవరం , న్యాయవాది వెంకటేశ్వరావు తదితర నాయకులు ప్రసంగించారు

## సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌తో ప్రతి ఇంటికీ లాభం

- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

- 24వ డివిజన్‌లో సూపర్ జిఎస్టీ... సూపర్ సేవింగ్స్ కార్యక్రమం



**రాజమహేంద్రవరం : అఖండ భూమి:** కేంద్రం తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణలు పేద, మధ్యతరగతి వర్గాలకు గొప్ప ఉపశమనం కలిగిస్తాయని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక 24వ డివిజన్‌లో కూటమి నాయకులతో కలిసి సూపర్ జిఎస్టీ %-% సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. డివిజన్‌లోని దుకారణాలు, ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందచేసి సూపర్ జిఎస్టీ %-% సూపర్ సేవింగ్స్ వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్ జీఎస్టీతో ప్రజలకు పెద్ద ఎత్తున మేలు జరుగుతుందన్నారు. "జీఎస్టీ సంస్కరణలతో మేక్ ఇన్ ఇండియాకు ఊతమిస్తూ, భారతీయ బ్రాండ్లు గ్లోబల్ మార్కెట్‌లో పోటీ పడే పరిస్థితులు ఏర్పడతాయన్నారు. దేశీయ ఉత్పత్తులు కొనుగోలు చేస్తే దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవుతారని, ఈ సంస్కరణలు ప్రతి ఇంటికీ లాభం కలిగిస్తాయి," అని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు ఎలా మేలు జరిగిందో, అదే విధంగా ప్రస్తుత సంస్కరణలతో కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని సూపర్ జీఎస్టీగా మార్చిందని.. దీని ద్వారా కూడా ప్రజలకు పెద్ద ఎత్తున ప్రయోజనం కలుగుతుందన్నారు. టీడీపీ నగర అధ్యక్షులు మజ్జి రాంబాబు మాట్లాడుతూ జీఎస్టీ 2.ఓ కింద అనేకమైన స్లాబ్స్ ఏవ్కెతే ఉన్నాయో మధ్యతరగతి, దిగు మధ్యతరగతి వారికి చాలా ఉపయుక్తంగా ఉన్నాయన్నారు. కిరాణా సామాగ్రి గతంలో ఉన్న శ్లాబ్‌ను తగ్గించడం జరిగిందని, కొన్నింటిపై జిఎస్టీ తీసివేయడం జరిగిందన్నారు. జిఎస్టీ 2.ఓ ద్వారా ప్రతి కుటుంబానికి కూడా నెలసరి రూ. 15,000 ఆదా కానుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, అలాగే ఫైనాన్స్ మినిస్టర్ నిర్మల సీతారామన్ తీసుకున్న నిర్ణయాన్ని ఈ రోజు భారతదేశంలో ఉన్న ప్రజానీకం అందరు కూడా హర్షిస్తా ఉన్నారని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో ఈ రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ యొక్క నాయకత్వంలో ఈ రాష్ట్రం ప్రగతి పథంలో నడుస్తుందన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర మాట్లాడుతూ జిఎస్టీలో తీసుకువచ్చిన నూతన సంస్కరణల వల్ల సుమారు రూ.8,000 కోట్లు రాష్ట్ర ప్రజలకు ఆదా అవుతుందని చెప్పారు. పేదలు, మధ్యతరగతి ప్రజల జీవితాలను మార్చటమే లక్ష్యంగా జీఎస్టీ సంస్కరణలు తెచ్చారన్నారు. 2047 నాటికల్లా రాష్ట్ర ప్రభుత్వం పెట్టుకున్న లక్ష్యాల సాధనకు జీఎస్టీ సంస్కరణలు, సూపర్ సిక్స్, పీ4 కార్యక్రమాలు శక్తివంతంగా పని చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల విద్యా సామర్థ్యాన్ని మెరుగు పరచడానికి కృషి చేయ్యండి.

శిక్షణ తరగతుల్లో ఏటిడబ్లూ ఓ క్రాంత్రి కుమార్ ఎంఈ ఓ అదేశాలు.



**కొయ్యూరు, అల్లూరి జిల్లా అక్టోబర్ 6 అఖండ భూమి:** పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులకు కనీస విద్యా సమార్థ్యలను మెరుగు పరచడానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సహోపాధ్యాయులకు ప్రత్యేక తరగతుల నిర్వహణతో భోధన అందించాలని ఏటిడబ్లూ ఓ క్రాంతి కుమార్, మండల విద్యా శాఖ అధికారి ఎల్. రాంబాబులు అన్నారు. కొయ్యూరు లో స్థానిక ప్రభుత్వ హెచ్ స్కూల్ లో వారం రోజులుగా పాటు నిర్వహించే శిక్షణ ను సోమవారం ప్రారంభించారు. కొయ్యూరు మండల పరిధిలో అన్నీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సహోపాధ్యాయులకు( టీచింగ్ ఏట్ రైట్ లేవీల్) విధ్యార్థులు సమార్థ్యన పై తీసుకోవాల్సిన అంశాలపై ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఏటిడబ్లూ ఓ క్రాంతి కుమార్, ఎంఈఓ రాంబాబు తదితరులు ప్రారంభించారు. ఏజెన్సీ పాఠశాలల్లో బేసిక్ గా ప్రాథమిక పాఠశాల స్థాయి నుంచి విద్య ప్రమాణాలు కనీస అక్షరాస్యత శాతం మెరుగుపడలేదన్నారు. వీటిపై విద్యార్థులకు అవగాహన కల్పించే క్రమంలో పూర్ టూ పూర్ స్థాయిని మరింత అభివృద్ధి చెందేలా పిల్లల విద్యా సామర్థ్యాన్ని మెరుగు పరచడానికి ప్రతి ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలపై ప్రతి విద్యార్థి చదవటం, వ్రాయటం, వినటం వంటి బేసిక్ సమార్థ్యన్నీ టీచర్స్ తీసుకురావాలని ఏటిడబ్ల్యు ఓ క్రాంతి కుమార్, ఎంఈఓ రాంబాబు, శిక్షణ ఇచ్చే అధికార్లు తెలియజేసారు. ప్రధానంగా లెక్కలు, సైన్స్, ఇంగ్లీషు వంటి సబ్జెక్టు ల్లో మరింత అభివృద్ధి చెందేలా ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతుల నిర్వహణతో విధ్యార్థులకు అవగాహన తో భోధన అందించాలని వారు కోరారు.ఈ శిక్షణ లో రెండవ ఎంఈ ఓ,పి. భరత్, పరమేష్, ఆశ్రమ పాఠశాలల హెచ్ ఎం లు అన్ని ప్రాథమిక, ఎంపీపీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీలో సీనియర్-జూనియర్ల మధ్య వర్గ పోరు..?

-ఇద్దరు నాయకుల వర్గ పోరుతో నాయకులు, కార్యకర్తల బేజారు..

-స్థానిక సంస్థల ఎన్నికల కైనా కలిసి పని చేస్తారా..?

-వర్గ పోరు తో బిజెపి పార్టీకి కలిసొస్తుందంటున్న రాజకీయ విశ్లేషకులు..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ అక్టోబర్ 06 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, కాంగ్రెస్ పార్టీ లో ఇద్దరు నాయకుల మధ్య వర్గ పోరు తారస్థాయికి చేరింది. మధ్యలో నాయకులు, కార్యకర్తలు నలిగిపోతున్నారు. ఒక నాయకుడు ప్రెస్ మీట్ పెడితే మరో నాయకుడు, అతని అనుచరులు రారు, మరో నాయకుడు ప్రెస్ మీట్ పెడితే నాయకుడు రాడు, అనుచరులు రారు. అంకాపూర్ లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రారంభోత్సవానికి ఒక నాయకుడు హాజరైతే మరో నాయకుడు డుమ్మా కొట్టారు. మరో నాయకుడు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఎల్ ఓ సి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేస్తుంటే మరో నాయకుడు పత్తా ఉండరు. ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఇలా దారుణంగా తయారయ్యింది. సీనియర్ నాయకులకు, కార్యకర్తలకు పట్టించుకోరని ఒకరిపై ఒకరికి గుస్సా తో ఉన్నారు. సీనియర్ నాయకుడి వైపు కొందరు అనుచరులుంటే, మరికొందరు జూనియర్ నాయకుడి వెంట కాంగ్రెస్ పార్టీని భ్రష్టు పట్టిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో చైర్మన్ పదవిని ఆశించి కొందరు మాజీ కౌన్సిలర్లు పార్టీ కార్యక్రమాలకు, ఇతర కార్యక్రమాలకు జూనియర్ నాయకుడిని అంటిపెట్టుకొని ఉంటున్నారు.

**-కాంగ్రెస్ లో మరో కొత్త లొల్లి..?**

స్థానిక సంస్థల ఎన్నికల్లో 5 మండలాల నుండి పోటీ చేసే అభ్యర్థుల పేర్లను నాలుగు గోడల మధ్య కూర్చుండి రహస్యంగా టీపీసీసీ కి పంపిస్తున్నారని, సీనియర్ కాంగ్రెస్ నాయకులతో సమావేశాలు నిర్వహించకుండా, వారి అభిప్రాయాలను తెలుసుకోకుండా నాయకులను, కార్యకర్తలను ఆందోళనకు గురి చేస్తూ, పార్టీ కోసం పది సంవత్సరాలు కష్టపడి పనిచేసిన నాయకులకు, కార్యకర్తలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని, ఈ విషయాన్ని కాంగ్రెస్ పెద్దలు టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి, డిసిసి అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, జిల్లా నాయకులు అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లాలని కోరుతూ ఆర్మూర్ మండలం మంథని గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వెంకట్ రామ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాలో పెట్టి వైరల్ చేసి తన బాధను పంచుకున్నాడు. వర్గ పోరుతో నలిగిపోతున్న నాయకులు, కార్యకర్తలు మరో సమస్య ఎదురవడంతో తలలు పట్టుకుంటున్నారు. ఇది ఇలాగే కొనసాగితే మధ్యలో బిజెపి పార్టీ లాభపడడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## జిల్లాస్థాయిలో ఘనంగా నిర్వహించిన స్వచ్ఛ్ ఆంధ్ర కార్పొరేషన్ అవార్డులు

స్వచ్ఛ ఆంధ్ర 2025' అవార్డుల జిల్లాస్థాయి కార్యక్రమం






**రాజమహేంద్రవరంబీ అఖండ భూమి:** స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా 'స్వచ్ఛ ఆంధ్ర 2025' అవార్డుల జిల్లాస్థాయి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా నోడల్ అధికారిగా జాయింట్ కలెక్టర్ వై మేఘ స్వరూప్ కార్యక్రమాన్ని సమన్వయ కర్త గా వ్యవహరించారు. రాష్ట్ర మరియు జిల్లా స్థాయిల్లో మొత్తం 21 క్యాటగిరిలలో స్వచ్ఛ్ ఆంధ్ర కార్పొరేషన్ అవార్డులను ప్రకటించింది. ఇందులో తూర్పు గోదావరి జిల్లాకు రాష్ట్రస్థాయిలో మూడు కేటగిరీల్లో 3 అవార్డులు, జిల్లా స్థాయిలో 15 కేటగిరిల్లో 51 అవార్డులు లభించాయి. జిల్లాస్థాయి అవార్డులను ప్రదానం చేసే ఈ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. అవార్డు గ్రహీతలకు గుర్తింపుతో పాటు సత్కారాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రకటించిన స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర అవార్డులలో జిల్లాకు మూడు రాష్ట్ర స్థాయి, 51 జిల్లా స్థాయి అవార్డులు రావడం సంతోషంగా ఉందన్నారు. స్వచ్ఛత అనేది దేశానికో, రాష్ట్రానికో చేసే సేవగా భావించకుండా.. మనకు మనం చేసుకునే సేవగా ప్రతిఒక్కరూ భావించాలన్నారు. అప్పుడే మన చుట్టూ ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా మారి, ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారన్నారు. కనుక మార్పు అనేది మన ఇంటి నుంచి, మన పిల్లల నుంచే మొదలు కావాలని పిలుపునిచ్చారు. జిల్లాకు స్వచ్ఛతా అవార్డులు రావడం వెనుక పారిశుద్ధ్య కార్మికుల కృషి ఎంతో దాగుందని.. ఈ సందర్భంగా వారందరికీ అభినందనలు తెలియజేశారు. ఈ అవార్డులతో మనందరిపై భాధ్యత మరింత పెరిగిందన్నారు. ప్రజలు కూడా పరిసరాల పరిశుభ్రతను ఒక అలవాటుగా, ఒక దైనందిన జీవన విధానంగా అలవాటు చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ.. 2017 లో ప్రారంభమైన స్వచ్ఛ భారత్ మిషన్ దేశవ్యాప్తంగా ప్రతిఒక్కరిలో పెనుమార్పు తీసుకొచ్చిందన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్, స్వచ్ఛ ప్రభుత్వ కార్యాలయాల విభాగంలో రాజమహేంద్రవరం నగరపాలక సంస్థకు రెండు రాష్ట్ర స్థాయి అవార్డులు రావడం సంతోషదాయక మని .. దీని వెనుక అధికారులు, సిబ్బంది కృషి ఎంతగానో దాగుందన్నారు. అలాగే ఇవాళ గ్రామాలన్నీ పరిశుభ్రంగా, ఆహ్లాదంగా మొక్కలతో కళకళలాడు తున్నాయని.. కేవలం నిబద్ధతతో ఇదంతా సాధ్యమైందన్నారు. మన దేశంలో ప్రతిభకు ఎక్కడా లోటులేదని.. దీనికి క్రమశిక్షణ కూడా తోడైతే అద్భుతాలు సృష్టించ వచ్చన్నారు. సభాధ్యక్షులు, ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ.. స్వచ్ఛాంధ్ర అవార్డును అందుకున్న ప్రతిఒక్కరికీ ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు. 2017 లో అప్పటి కూటమి ప్రభుత్వ హయాంలో ప్రారంభమైన రాజమహేంద్రవరం మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఇవాళ రాష్ట్ర స్థాయి అవార్డు అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల కాలంలో నగరంలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపర్చేందుకు అక్షరాల రూ. 35 కోట్లు ఖర్చు చేసినట్లు వెల్లడించారు. మన రాష్ట్రాన్ని అటు హరితాంధ్రగా, ఇటు ఆరోగ్యాంధ్రగా మార్చాలన్న లక్ష్యంతో ఈ ప్రభుత్వం ముందుకు వెళుతోందని చెప్పుకొచ్చారు. భావితరాలకు మంచి విద్యను అందించడం ఎంత ముఖ్యమో.. పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన సమాజాన్ని అందించడం కూడా అంతే ముఖ్యమన్న విషయాన్ని ప్రతిఒక్కరూ గ్రహించాలన్నారు. కావున ప్రతిఒక్కరూ ప్లాస్టిక్ వాడకాన్ని వీలైనంత వరకు తగ్గించాలని కోరారు. కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. ఆరోగ్యంపై మనం తీసుకునే జాగ్రత్తలతోనే రాబోయే రోజుల్లో మనం సంతోషంగా జీవించేందుకు అవకాశం ఉంటుందన్నారు. కావున ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర నిర్మాణానికి జరుగుతున్న యజ్ఞంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ, 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ ను స్వర్ణాంధ్ర గా తీర్చిదిద్దాలనే సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి స్వచ్ఛంద్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. 1996 లో తొలిసారిగా ముఖ్యమంత్రి బాధ్యతలు స్వీకరించిన సమయంలోనూ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని పచ్చదనం- పరిశుభ్రత, ఇంకుడు గుంతల ఏర్పాటు వంటి కార్యక్రమాలకు ఆనాడు శ్రీకారం చుట్టారన్నారు. ఆనాడు ప్రతిపక్షాలు ఎన్నో విమర్శలు చేశాయని.. కానీ నేడు ప్రతిఒక్కరూ ఇవే అంశాలపై మాట్లాడుతున్న పరిస్థితి చూస్తున్నామన్నారు. రాజమహేంద్రవరం సబ్ కలెక్టర్ (ఆర్డీవో) కార్యాలయానికి స్వచ్ఛ్ ఆంధ్రా 2025 ఉత్తమ అవార్డు కింద జిల్లాలో ఉత్తమ పరిశుభ్రమైన కార్యాలయంగా రాజమహేంద్రవరం సబ్ కలెక్టర్ కార్యాలయం గుర్తింపబడిన సందర్భంలో ఆర్.డి.ఓ ఆర్. కృష్ణ నాయక్ జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ , ఇతర ప్రజా ప్రతినిధులు సమక్షంలో అవార్డ్ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు, పలువురు ప్రజాప్రతినిధులు స్వచ్ఛ స్వప్న ఆంధ్ర అవార్డు గ్రహీతలు అధికారులు తదితరులు పాల్గొన్నారు

## సుప్రీంకోర్టు సి జె ఐ పై దాడి

భారత రాజ్యాంగం పై దాడి . ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కార్యకర్త చక్కా నాగప్ప.



**తుగ్గలి అక్టోబర్ 6 (అఖండ భూమి న్యూస్:** సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయ్ పై అడ్వకేట్ దాడి చేయడం దుచ్చర్య అని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కార్యకర్త చక్కా నాగప్ప అన్నారు. కింద స్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు ఒక దళిత మేధావి ఎదిగినందుకు మతోన్మాదులు సహించలేకపోతున్నారని అందులో భాగంగానే సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడి ప్రయత్నించడం చేశారని ఈ దాడి భారత ప్రజాస్వామ్యం రాజ్యాంగంపై దాడి చేసినట్లుగా భావిస్తున్నామని ఆయన అన్నారు. ఒక సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై ఇలాంటి దుశ్చర్య పాల్పడారంటే ఇక సామాన్య దళితులకు ఏ రక్షణ ఉంటుందో అర్థం చేసుకోవాలని ఆయన అన్నారు వెంటనే మత ఉన్మాది అడ్వకేట్ పై కఠిన చర్యలు తీసుకోవాలని వెంటనే ప్రధానమంత్రి స్పందించాలని భారత ప్రభుత్వం ఈ దుచర్యను ఖండించాలని ప్రజాస్వామిక వాదులు అన్ని రాజకీయ పార్టీలు ముందుకు రావాలని కోరారు.


## సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయ మూర్తి సీజెఐ గవాయ్ పై మతోన్మాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 6 (అఖండ భూమి న్యూస్):** రాజ్యాంగ బద్ధమైన న్యాయవాద వృత్తిలో ఉన్న ఒకలాయర్ గౌరవ అత్యున్నత న్యాయ వ్యవస్థకు భంగం కలిగే విధంగా లని కామారెడ్డి జిల్లా సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. దేశంలో దర్మం పేరుతో అధర్మంగా దాడులు చెయ్యడం ఏమిటని అన్నారు. ఈ దేశంలో సుప్రీంకోర్ట్ ప్రధాన న్యాయ మూర్తికే రక్షణ లేదంటే అణగారిన వర్గాలపై వివక్ష, దాడులు ఎంత దారుణంగా జరుగుతున్నయో అర్థం అవుతుందని అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో ఉన్మాదాన్ని నెత్తికెక్కించుకున్న మతోన్మాదులు దళితులపై అనేక రకాలుగా అఘాయిత్యాలు చేస్తూ దాడులకు పాల్పడుతున్నారని గుర్తు చేశారు. రాజ్యాంగం అంబేద్కర్ చిల్లర ప్రజలను నెత్తికెక్కించుకున్నావని అంటూ ప్రధాన న్యాయమూర్తిని ఉద్దేశించి మాట్లాడటం చూస్తుంటే ఆ లాయర్ ఎంత ఉన్నాదిలా మారాడో తెలుస్తుందని అన్నారు. న్యాయవాద వృత్తికే కళంకం తెచ్చే విధంగా ప్రవర్తించిన అతనిపై చర్యలు తీసుకోవాలని కోరారు.తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఈ విషయం పై స్పందించాలని ప్రధానన్యాయ మూర్తిపై చెప్పు తో దాడికి పాల్పడినఆ లాయర్ ను న్యాయవాద వృత్తినుండి శాశ్వతంగా తొలగించాలని డిమాండ్ చేశారు. దేశ ద్రోహం కేసు నమోదు చేయాలన్నారు. సుప్రీంకోర్ట్ ప్రధానన్యాయ మూర్తి పై దాడిచేయడం అంటే, దేశ న్యాయ వ్యవస్థ పై, ఈ దేశ రాజ్యాంగం పై దాడి చేసినట్లే అని అన్నారు. ఈ సంఘటన దేశంలోని షెడ్యూల్డ్ కులాల మనోబావాలను ఎంత గానో గాయ పరుస్తుంది అని అన్నారు. తక్షణమే బీజేపీ ప్రభుత్వం... చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## (గురు భవాని ) ఖండవల్లి సురేష్ చేసిన కృషి,కి ఘనంగా సన్మానం...



**తూర్పుగోదావరి జిల్లాబీ అఖండ భూమి:** ఖండవల్లి సురేష్ (గురు భవాని) సేవ అభినందనీయం నిడదవోలు చిన్న కాశీ రేపు వద్ద ఉన్న శ్రీ దుర్గా భవాని శక్తి పీఠం లో ఖండవల్లి సురేష్ (గురు భవాని) ని దసరా ఉత్సవాల ముగింపు సందర్భంగా బిజెపి టౌన్ సెక్రటరీ లక్కోజు సాయి సూర్య ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లక్కోజు సాయి సూర్య మాట్లాడుతూ... "పవిత్రమైన శరన్నవరాత్రులు మన నిడదవోలులో వైభవంగా జరగడానికి, అమ్మవారి భక్తి ప్రచారానికి ఖండవల్లి సురేష్ ( గురు భవాని ) చేసిన కృషి, అందించిన సేవలు మరువలేనివి. వారిని భక్తులు అంతా 'గురు భవాని' గా గౌరవించుకుంటున్నారు. 11 రోజులపాటు నిరంతరాయంగా ఎంతో మంది భక్తులకి ఆధ్యాత్మిక మార్గంలో నడిపించి, అమ్మవారి విశిష్టతను తెలియజెప్పారు. దసరా పండుగ ఆంతర్యం, ధర్మం, అధర్మంపై విజయాన్ని ప్రస్ఫుటం చేస్తుంది. ఈ పండుగను ఇంత భక్తిశ్రద్ధలతో విజయవంతం చేయడంలో సురేష్ పాత్ర అద్వితీయం. వారి సేవలు నిజంగా అభినందనీయం, ఇతరులకి ఆదర్శప్రాయం. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు మరింతగా జరగాల్సిన అవసరం ఉంది," అని పేర్కొన్నారు. అనంతరం, లక్కోజు సాయి సూర్య, మరికొంతమంది ప్రముఖులు కలిసి ఖండవల్లి సురేష్‌కి (గురు భవాని) శాలువా కప్పి, ఘనంగా సన్మానం చేశారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559